


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



మంగళగిరిలోని కేంద్ర కార్యాలయాన్ని శనివారం సందర్శించిన సీఎం చంద్రబాబు.. పార్టీ శ్రేణులకు నిర్వహిస్తోన్న శిక్షణ కార్యక్రమాలకు హాజరయ్యారు. మచ్చలేని రాజకీయాలకే ప్రాధాన్యత ఇవ్వాలని దిశానిర్దేశం చేసిన చంద్రబాబు.. అనంతరం ప్రజావేదికలో భాగంగా బాధితవర్గాలనుంచి అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి హామీలిచ్చారు.



మహాత్మా జోతిబా పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు సవిత, అనగాని సత్యప్రసాద్, పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు, బీసీ నేతలు. జ్యోతిరావు పూలే చేసిన సామాజిక సేవలను స్మరించుకున్న ముఖ్యమంత్రి, మంత్రులు

## పూలే బాటన నడవడం సామాజిక బాధ్యత

- జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి

అమరావతి (చైతన్య రథం): మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. ఎక్స్ పోస్టులో.. "సామాజిక విప్లవ పితామహుడు పూలే. కుల వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల, మహిళల హక్కుల కోసం కృషి చేసిన మహనీయుడు. ఆయన బాటన నడవడం సామాజిక బాధ్యత. "విద్య లేనివాడు వివేకాన్ని కోల్పోతాడు. వివేకం లేనివాడు నైతికత కోల్పోతాడు. నైతికత లేనివాడు అభివృద్ధిని కోల్పోతాడ"ని ఆయన చేసిన బోధనలు గుర్తుంచుకోవాలి" అని పేర్కొన్నారు.

### ఆశయ సాధనకు కృషి: లోకేష్

ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళి అర్పించారు. ఎక్స్ పోస్టులో.. "దళితుల అభ్యున్నతి, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు పూలే కృషిచేశారు. విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేశారు. ఆయన జయంతిని ప్రజాప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. సామాజిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఆశయ సాధనకు కృషిచేద్దా"మని పిలుపునిచ్చారు.



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్.

# మనది.. క్లీన్ పాలిటిక్స్

## ఈ విధానంతోనే పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి

- ప్రత్యర్థుల దుర్మార్గాలను విశ్లేషణాత్మకంగా ఎండగట్టాలి
- కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి త్వరలో ఈ-3 స్కీం
- నాడు ఐటీతో హైదరాబాద్ అభివృద్ధి సాధించాం..
- నేడు క్వాంటంతో అమరావతి అభివృద్ధి సాధిద్దాం
- విద్యుత్ ఛార్జీలను తగ్గించాం.. వీలైతే ఇంకా తగ్గిస్తాం
- సమగ్ర నీటి నిర్వహణతోనే భూగర్భ జలాల పెంపు
- మంగళగిరి కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు

తెలుగుదేశం పార్టీ క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టి అద్భుత విజయాలు సాధించింది. క్లీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తోంది. అలాగే, క్లీన్ పాలిటిక్స్‌నే అనుసరిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచేలా -పార్టీ శ్రేణులూ, కార్యకర్తలూ నడుచుకోవాలని దిశానిర్దేశం చేశారు.



2

## 'మావిగన్'కు ప్రజలే బుద్ధిచెప్తారు!

టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చారు. పార్టీ నాయకుల శిక్షణ తరగతుల్లో సీఎం స్వయంగా పాల్గొన్నారు. అనంతరం మీడియాతో కొద్దిసేపు ముచ్చటించారు. "జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానమిస్తుంది. పిచ్చిపట్టినట్టు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్‌వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుంది" అని సీఎం స్పష్టం చేశారు.

## రాష్ట్రపతితో భేటీకానున్న లోకేష్

- 'చట్టబద్ధత'కు ధన్యవాదాలు



3



4

## మే 10న తలసేమియా రన్

- బ్రాండ్ అంబాసిడర్‌గా మిథాలీ






6

నిబంధనల మేరకు సింహాద్రి అప్పన్న చందనోత్సవం. ఈనెల 20న చందనోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం. తొలుత పూసపాటి వంశస్థులు అప్పన్నను దర్శించుకుంటారు. దర్శనాలకు ఐదు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నాం. ఒకేసారి 25 వేలమంది దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఈసారి దర్శన టికెట్లు, వాహనాల పాస్‌లపై క్యూఆర్ కోడ్ ఉంటుంది. నిజరూప దర్శన టికెట్లు ఈనెల 16నాటికి కలెక్టరేట్‌కు చేరతాయి. ఈసారి 70 శాతం దర్శన టికెట్లు ఆన్‌లైన్‌లో విక్రయిస్తాం.

**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**




చైతన్యరథం



# మనవి.. క్లీన్ పాలిటిక్స్

- ఈ విధానంతోనే పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి
- ప్రత్యర్థుల దుర్మార్గాలను విశ్లేషణాత్మకంగా ఎండగట్టాలి
- కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి త్వరలో ఈ-3 స్కీం
- నాడు ఐటీతో హైదరాబాద్ అభివృద్ధి సాధించాం..
- నేడు క్వాంటంతో అమరావతి అభివృద్ధి సాధించడం ఖాయం
- విద్యుత్ ఛార్జీలను తగ్గించాం.. వీలైతే ఇంకా తగ్గిస్తాం
- సమగ్ర నీటి నిర్వహణతోనే భూగర్భ జలాల పెంపు
- మంగళగిరి కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు

మంగళగిరి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టి అద్భుత విజయాలు సాధించింది. క్లీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తోంది. అలాగే, క్లీన్ పాలిటిక్స్‌నే అనుసరిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రెస్‌గా నిలిచేలా -పార్టీ శ్రేణులూ, కార్యకర్తలూ నడుచుకోవాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో సాగుతోన్న శిక్షణ తరగతులకు ప్రతి శనివారం హాజరవుతున్న సీఎం చంద్రబాబు నాయుడు -ఈ శనివారమూ శిక్షణ తరగతులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహించడం ఈనాటిది కాదు. ఎన్టీఆర్ హయాంనుంచీ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. తెలుగుదేశం పార్టీ పాజిటివ్ పాలిటిక్స్‌నే అనుసరిస్తుంది. పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి. గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి" అని శ్రేణులకు సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలతో పాటు... ప్రభుత్వం పడుతున్న కష్టాన్నీ ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల శిక్షణ తరగతుల్లో భాగంగా.. 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ ఇన్‌చార్జిలతో సమావేశమైన టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు -రాజకీయాల్లో, పరిపాలనలో గత పరిణామాలు, ప్రస్తుత సంక్షేమం-అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. క్షేత్రస్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాల



అమలుపైనా నేతలు, కార్యకర్తలనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్న చంద్రబాబు.. సోలార్ రూఫ్ టాప్ వినియోగంపై కార్యకర్తల అభిప్రాయాలు తీసుకున్నారు. జరుగుతున్న పరిణామాలను... ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అయితే -స్వయంగా తామే సోలార్ రూఫ్ టాప్ వినియోగిస్తున్నామని... విద్యుత్ బిల్లుల భారం తగ్గిందని పలువురు కార్యకర్తలు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ఈ-3 కార్యక్రమం అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "నాడు ఐటీతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినట్టే... నేడు క్వాంటంతో ఏపీని, అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం. క్వాంటం కంప్యూటర్ పెట్టాలని మనం అనుకుంటే... ఆ కంప్యూటర్లు తయారు చేసేందుకు సంస్థలు ముందుకొచ్చాయి. ఈనెల 14న క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభించకుంటాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ఏర్పాటు చేస్తున్నాం. బీసీలకు రూ.20 వేలు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇస్తున్నాం.

పీఎం కుసుమ్ కింద 2 కిలోవాట్ల వరకూ సబ్సీడీ వర్తిస్తుంది. విద్యుత్‌ను వినియోగించుకోగా మిలిగినదాన్ని గ్రిడ్‌కు విక్రయించవచ్చు... ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను 9సార్లు పెంచి భారం వేసింది. కానీ కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోంది. ఇంకా తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సమగ్ర నీటి నిర్వహణతో భూగర్భ జలాలు పెంచడంతోపాటు ప్రాజెక్టుల్లో నీరు నింపాం. మే 15న పంటలకు నీళ్లు ఇస్తాం. దామాషా ప్రకారం ప్రతీ కులానికి రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పిస్తాం. నీతి నిజాయితీగా ఉంటేనే విలువగల రాజకీయాలు చేయగలుగుతాం. ప్రజలకు సేవ చేయడం కోసం రాజకీయాలు చేయాలి... అంతేకానీ జీవనోపాధిగా రాజకీయాలను ఎంచుకోకూడదు. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్ అనే వ్యవస్థను తెస్తాం. కార్యకర్తలు ఆరోగ్యంగా ఉండాలి. రోజూ యోగా చేయండి. యోగా ట్రైనర్స్ ద్వారా జిల్లాలో శిక్షణ ఇప్పిస్తాం" అని సీఎం చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ప్రజలనుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతులు స్వీకరించారు.











### మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే

## కఠినంగా శిక్షించండి

### - సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): కడప జిల్లా ఖాజీపేటలో బాలిక గొంతుకోసి హత్య చేసిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

బాధితులకు న్యాయం చేసే విషయంలో నిందితులని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని స్పష్టంచేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని పోలీసులు, ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

# రాష్ట్రపతితో భేటీ కానున్న లోకేష్



అమరావతి(చైతన్యరథం): రాజధానిగా అమరావతికి ఇటీవల పూర్తి చట్టబద్ధత లభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్రతో అమరావతి రైతులు, ఏపీ ప్రజల కల నెరవేరింది. ఈ సందర్భంగా ప్రజల తరపున రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలని కూటమి నేతలు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు రాష్ట్రపతిని మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు కలవను న్నారు. సోమవారం ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతి ముర్ముతో భేటీ కాను న్నారు. రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ ఆమోదం తెలపడంపై కృతజ్ఞతలు చెప్పనున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ఆమెకు అమరావతి విశిష్టతలు తెలియజేసే బుక్ లెట్‌ను అందజేయను న్నారు. ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని అమరావతే అంటూ సభ్యులు తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని పార్లమెంట్ ఉభయసభలకు రాష్ట్ర ప్రభుత్వం పంపింది. అనంతరం లోక్‌సభలో ఏప్రిల్ 1న బిల్లు చర్చకు రాగా దాదాపు అన్నీ పార్టీలు మద్దతు తెలిపాయి. మరుసటి రోజున రాజ్యసభకు బిల్లు వెళ్లగా అక్కడా గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ఏప్రిల్ 6న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దీన్ని పరిశీలించి ఆమోదించారు. అదేరోజు రాత్రి 10 గంటల కల్లా గెజిట్ నోటిఫికేషన్ సైతం వెలువడింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం సబ్ సెక్షన్-2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ కేంద్ర న్యాయ శాఖ గెజిట్ విడుదల చేసింది. దీంతో అమరావతి శాశ్వత రాజధానిగా కేంద్రస్థాయిలో చట్టబద్ధ రక్షణ లభించింది.

# 'మహానాడు' వేదిక ఎంపికకు సమగ్ర కసరత్తు

**పలు ప్రాంతాల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఇతర నేతల విస్తృత పర్యటన**

విజయనగరం/శ్రీకాకుళం (చైతన్యరథం): నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ప్రతిఏటా తెలుగు తమ్ముళ్లు అత్యంత వైభవంగా నిర్వహించే 'మహానాడు'ను ఈసారి మరింత ఘనంగా, చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు టీడీపీ చేస్తున్న సన్నాహాలు వేగం పుంజుకున్నాయి. మహానాడు-2026 నిర్వహణకు అనువైన వేదిక ఎంపిక కోసం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కీలక నేతలతో కలిసి పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఒకేరోజు మొత్తం తొమ్మిది అనువైన స్థలా లను పరిశీలించారు. వాస్తు అనుకూలత, విస్తీర్ణం, రవాణా సౌకర్యాలు, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు, లక్షలాది మంది కార్యకర్తలు సౌకర్యవంతంగా పాల్గొనే అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి స్థలాన్ని సమగ్రంగా పరిశీలించామని తెలిపారు. మహానాడు నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాట్లు ఉండేలా కసరత్తు జరుగుతోందన్నారు.

నాథవలస (విజయనగరం పార్లమెంట్), పైడి భీమవరం (ఎచ్చెర్ల నియోజకవర్గం), పిసిని రోడ్-పాటివాడిపాలెం (రణస్థలం మండలం), సింగవరం (డెంకాడ మండలం, నెల్లిమర్ల నియోజకవర్గం) ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు. మౌలిక వసతులు, విస్తరణ అవకాశాలు, రవాణా అనుసంధానం వంటి అంశాలపై అధికారులు, స్థానిక నాయకులతో చర్చించారు.




ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... 'ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీకి మహానాడు ఆత్మగౌరవ సభ. పార్టీ ప్రతిష్ఠకు తగ్గట్టుగా, దేశవ్యాప్తంగా చర్చనీయాంశం గా నిలిచే విధంగా మహానాడు-2026 నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నాం' నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వం, యువతి ని ఆకర్షించేలా పార్టీని ముందుకు తీసుకెళ్తున్న మంత్రి నారా లోకేష్ కార్యాచరణతో మహానాడును కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తాం. అన్ని అంశాలను సమీక్షించి తగిన వేదికను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తాం. పార్టీ చరిత్రలో మరో మైలురాయిగా నిలిపే దిశగా కార్యకర్తలం తా సమన్వయంతో ముందుకు సాగాలి' అని పిలుపునిచ్చారు.

పర్యటనలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త మంతెన సత్యనారాయణ, జోనల్ కో-ఆర్డినేటర్ దామచర్ల సత్య, కిమిడి నాగార్జున, నెల్లిమర్ల ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ కాదు.. గొడ్డలి గుర్తు పెట్టుకోండి

- వినాశనం, విధ్వంసం అదే వైసీపీ సిద్ధాంతం
- అధికారం కోసం ఎన్ని అడ్డదారులైనా తొక్కుతారు
- హోంమంత్రి వంగలపూడి అనిత ధ్వజం



*విశాఖపట్నం(చైతన్యరథం): ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయ పార్టీలు పెడతారు. కానీ వైసీపీ పార్టీ సిద్ధాంతాలు వేరు. జగన్‌ను మూల కూర్చోబెట్టినా వైసీపీ వాళ్లకు బుద్ధి రాలేదు. అధికారంలోకి వస్తే వినాశనం, విధ్వంసం చేస్తామని చెప్పడం దారుణం. వైసీపీ పార్టీ నినాదం రప్పా రప్పా. ఐదేళ్లు అధికారం ఇస్తే విధ్వంసం సృష్టించారు. పార్టీ గుర్తు ఫ్యాన్ కాదు గొడ్డలి అని పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకు ని లక్షల కోట్లు సంపాదించారు. తండ్రి చనిపోయిన సమయంలో అధికారం కోసం సంతకాలు సేకరణ చేయించారు. జగన్ అధికా రం కోసం ఎన్ని అడ్డదారులైనా తొక్కుతారు. జగన్ జైలుకి వెళితే షర్మిల రోడ్డు మీద తిరిగారు. తల్లిని, చెల్లిని వాడుకుని వదిలేశాడు. సీఎం కుర్చీ కోసం అనేక డ్రామాలు ఆడాడు. వివేకా హత్యను జగన్ వాడుకున్నారు. ఆ తర్వాత సీబీఐ వాళ్లని విచారణకు రాకుం డా చేశాడు. అప్పట్లో ప్రజలు నమ్మారు, ఇప్పట్లో నమ్మే పరిస్థితి లేదు. కోడి కత్తితో కూడా డ్రామా చేశారు. జగన్ సైకాలజీ మీద అనుమానం కలిగింది. అమర్నాథ్ గౌడ్‌ని సజీవ దహనం చేశారు. మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్‌ను హింసించారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేయించారు. జగన్ వాహ నం కింద నలిగి సింగయ్య ప్రాణం పోయింది. మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో మావిగన్ అన్నారు. మావిగన్ అనేది న్యూరో మెడిసన్ అని అంటున్నారు. అందరికి భోజనం పెట్టే రైతుని ఇబ్బంది పెట్టాడు. 2024లో ప్రజలు జగన్‌కి సినిమా చూపించా రని వ్యాఖ్యానించారు.*

# మహిళా ద్రోహి.. మొసలి కన్నీరు!!

ఆర్కే కొత్త పలుకు విశ్లేషణపై వీరంగాలు వేస్తున్న నీతిమంతులు ముందు ఏపీ మహిళలపక్షాన అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. రాధాకృష్ణ విశ్లేషణలోని లోతును అర్థం చేసుకోకుండా, ఏదోక పదాన్ని పట్టుకుని మహిళలను కించపరిచారంటూ గగ్గోలు పెట్టడం విడ్డూరంగా లేదా? మహిళల ఆత్మగౌరవం గురించి ఈరోజు నీతులు చెబుతున్న వారు గత ఐదేళ్ల పాలనలో జరిగిన దారుణాలకు ఏమి సమాధానం చెబుతారు? ఆర్కే వ్యాసంలో రాజకీయ విశ్లేషణ ఉందే తప్ప మహిళకు వ్యతిరేకంగా ఎక్కడ వుంది? ఆనాడు వైసీపీ అకృత్యాలకు పాల్పడి.. ఈరోజు నీతులు చెబుతుంటే గురివిందలు గుర్తుకు వస్తున్నాయి. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత హేయమైన ఘట్టం, అసెంబ్లీని కౌరవ సభగా మార్చిన ఘనత మీది కాదా? రాజకీయాలతో సంబంధంలేని ఒక మహిళను అసెంబ్లీ సాక్షిగా బూతులు తిట్టి, వైసీపీ సభ్యులు చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలు ఆ మహిళా హక్కులకు భంగం కలిగించిన్నప్పుడు, కంటతడి పెట్టించినప్పుడు మీ మహిళా గౌరవం ఏమైపోయింది? ఆరోజు సభలో నవ్వుతూ దుర్యోధనుడిలా వికటాట్టం చేసిన మీకు.. ఈరోజు మహిళా హక్కుల గురించి మాట్లాడే హక్కువుందా? వైసీపీ సోషల్ మీడియా వింగ్ ద్వారా ప్రతిపక్ష పార్టీలకు చెందిన మహిళా నేతలపై, వారి కుటుంబ సభ్యులపై అత్యంత నీచాతి నీచంగా పోస్టులు పెట్టించడం, మార్ఫింగ్ ఫోటోలతో వేధించడం ఒక వ్యవస్థీకృత నేరంలా మీ పాలన సాగింది నిజం కాదా? మహిళా నేతలపై బూతుల దండకం చదివినప్పుడు మీ పవిత్ర గొంతులు ఎందుకు మూగబోయాయి?

ఒక ఎస్ఈసీ స్థాయి అధికారిని, ఐఏఎస్ అధికారులను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి, వారి కులం, వ్యక్తిత్వంపై దాడులు చేసింది మీ ప్రభుత్వం కాదా? రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న మహిళలకు గౌరవం ఇవ్వని మీరు, ఈరోజు నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించడం కాదా? సొంత తల్లిని, చెల్లిని రాజకీయ అవసరాల కోసం వాడుకుని, తర్వాత నడిరోడ్డుపై వదిలేసి, వారిపై కూడా సోషల్ మీడియా ద్వారా దాడి చేయించిన చరిత్ర మీది కాదా? సొంత రక్తానికే గౌరవం ఇవ్వని మీరు.. రాష్ట్ర మహిళలగురించి మాట్లాడటం హాస్యాస్పదంగా లేదా? రాష్ట్రంలో ఎక్కడ మహిళలపై అఘాయిత్యాలు జరిగినా బాధితులకు అండగా ఉండాల్సిందిపోయి, వారిపైనే ఎదురుదాడి చేసిన ఘటనలు మర్చిపోయారా? నైతికత గురించి మాట్లాడే అర్హత మీకు ఉన్నదా? ఆర్కే రాసిన అక్షరాల్లోని సత్యాన్ని జీర్ణించుకోలేక, దానిని మహిళను కించపరిచినట్టు చిత్రీకరించడం కేవలం రాజకీయ కుట్ర కాదా? మహిళలను అసెంబ్లీ సాక్షిగా అవమానించిన వారు, సోషల్ మీడియాలో వేధించిన వారు -ఈరోజు మహిళా పక్షపాత విలువల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు లేదా?

అమరావతి ఉద్యమంలో మహిళా రైతులు అని చూడకుండా, పోలీసులతో గొడ్లను బాదినట్లు బాధించడం, మహిళలను జుట్టుపట్టి ఈడుస్తూ పోలీసు వాహనాల్లో కుక్కడం, బూటుకాళ్లతో తన్నించడం, చున్నీలతో మహిళల గొంతు బిగించడం, మెడలో మంగళ సూత్రాలు లాగేయడం, గోళ్ళతో రక్కడం, పెయిడ్ ఆర్టిస్టులని చులకన చెయ్యడం, నోటితో చెప్పలేని, రాయలేని విధంగా దుర్భాషలాడుతూ పైశాచిక ఆనందం పొందిన వైసీపీ నాయకులకు మహిళల గురించి మాట్లాడే అర్హత ఉన్నదా? అమరావతి మహిళలపై సాగిన దౌర్జన్యకాండ దేశంలో ఎక్కడన్నా జరిగిందా? "ఏంటే గొంతు లేస్తోంది? ఎక్కువ మాట్లాడుతున్నావ్? ఏంటే ఎక్కువ చేస్తున్నారు? ఎవడిని అడిగి రాజధానికి భూములిచ్చారే" అంటూ అమరావతి మహిళా రైతులపై పోలీస్ అధికారి వేసిన వీరంగం -జగన్ ప్రభుత్వ కిరాతకత్వానికి ప్రతిబింబం కాదా? ఎక్కువ మాట్లాడితే డొక్కలు పగులుతాయ్ అంటూ పోలీసు అధికారి మహిళా రైతులపై రంకెలు వేసినప్పుడు మీ మహిళా గౌరం ఏమైంది? మీకు మహిళలపట్ల చెత్తశుద్ధి తప్ప, చిత్తశుద్ధి ఉందా? అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున అమరావతి మహిళలు దుర్గమ్మను దర్శించుకోవడానికి బయలుదేరితే.. మహిళలపైకి దుస్సాహసులను ఉసిగొల్పి మహిళల రక్తం కళ్లచూసిన చరిత్ర మీది కాదా? మీ వైసీపీ నాయకుడు కూతురు కంటే చదువులో ముందంజలో ఉందని.. పలమనేరులో బాగా చదివే మిస్బా అనే టెన్త్ విద్యార్థినిని వేధించడంతో ఆత్మహత్య చేసుకున్నది. తన సోదరిని ఎందుకు వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు 10 వతరగతి విద్యార్థిని పట్టపగలు పెట్రోలు పోసి తగులుబెట్టింది మర్చిపోయారా? నెల్లూరులో, విజయవాడలో సామూహిక అత్యాచారం, ప్రకాశం జిల్లాలో దళిత మహిళ హనుమాయమ్మను ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపడంవంటి చర్యలతో నరహంతక పాలన చేసిన మీకు.. నేడు మహిళలను కించపరిచారంటూ మొసలి కన్నీరు కార్చడానికి సిగ్గు అనిపించడం లేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డికి మహిళలంటే ప్రేమ లేదు. గౌరవం అసలే లేదు. నాలుకను అడ్డదిడ్డంగా మడతేయడంలో జగన్మోహన్ రెడ్డిది రాజకీయ ఊసరవెల్లి తత్త్వం. అటువంటి పెద్దమనిషి నేడు మహిళలను ఉద్ధరించడానికి ఉద్భవించిన నాయకుడిగా మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఆర్‌కె కొత్తపలుకు వ్యాసం నచ్చకపోతే కౌంటర్ వ్యాసం రాయాలి. అంతేతప్ప ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై దాడులు చేయడం, మీడియా సంస్థలను బెదిరించడం, వ్యక్తిగత దూషణలకు దిగడం, ఇది రాజకీయ దౌర్భాగ్యం కాకపోతే మరేమిటి? ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై దాడులు జరగడం యాదృచ్ఛికం కాదు, అది ఒక ప్రణాళికాబద్ధంగా భయపెట్టే ప్రయత్నం. ప్రశ్నించేవారిని శత్రువులుగా చూడడం, విమర్శలను దాడులతో అణచివేయాలనుకోవడం అది నియంతృత్వానికి పరాకాష్ట.

- నీరుకొండ ప్రసాద్

# మే 10న తలసేమియా రన్

- **బ్రాండ్ అంబాసిడర్‌గా మిథాలిరాజ్**
- **స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలి**
- **ఎన్టీఆర్ మెమోరియల్ మేనేజింగ్ ట్రస్టీ భువనేశ్వరి**




హైదరాబాద్(చైతన్యరథం): తలసేమియాపై అవగాహన కల్పించేందుకు మే 10న తలసేమియా రన్ నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ మెమోరియల్ మేనేజింగ్ ట్రస్టీ భువనేశ్వరి తెలిపారు. హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో తలసేమియా రన్ పోస్టర్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా మిథాలిరాజ్‌తో కలిసి ఆవిష్కరిం చి వివరాలు వెల్లడించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తలసేమియా రన్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా ఇక్కడ కు వచ్చిన అంతర్జాతీయ మహిళా క్రికెట్‌లో 10,000 పైగా అత్యధిక పరుగులు చేసి రికార్డు సృష్టించిన అర్జున, కేల్‌రత్న వంటి పురస్కారాలు పొందిన క్రికెట్ దిగ్గజం మిథాలిరాజ్‌కు ధన్యవాదాలు. ఈ ప్రెస్‌మీట్ ముఖ్యఉద్దేశం తలసేమియా వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కల్పించి వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తదానం చేసేలా చైతన్యం చేయడం. తలసేమియా వ్యాధి అనేది జన్యుపరంగా వస్తుంది. ఈ వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు ప్రతి 21 రోజుల ఒకసారి రక్తం మార్పిడి చేయాల్సి ఉంటుంది. ఇది వారి కుటుంబాలకు ఆర్థికభారంగా మారింది. అలాంటి నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడం కోసం, వారి ఆర్థికభారం తగ్గించేందుకు హైదరాబాద్‌లో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కోసం "తలసేమియా కేర్ సెంటర్"ను ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 227 మంది తలసేమి యా చిన్నారులకు ఉచిత చికిత్స, మందులను అందించడంతో పాటు భోజన వసతిని కల్పించినట్లు చెప్పారు. తలసేమియా వ్యధిపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు మేము 2023-2024లో హైదరాబాద్‌లో తలసేమియా 5కే వాక్ నిర్వహించాం. 2024-2025 గత సంవత్సరం విశాఖ ఆర్కే వద్ద 3కే, 5కే, 10కే రన్ నిర్వహించి సుమారు15,000 మంది తలసేమియా చిన్నారులకు మద్దతుగా నిలిచారు. ప్రజల్లో భారీ స్పందన వచ్చింది. దాతలు పెద్దఎత్తున మద్దతు పలికారు. చాలామందికి ఈ వ్యాధి తెలియదు. యువతీ యువకులు పెళ్లికి ముందు కచ్చితంగాతలసేమియా టెస్ట్ చేయించుకోవాలి. ఈ వ్యాధి గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నెక్లెస్ రోడ్డులోని విహార్ వద్ద నుంచి మే 10న ఆదివారం ఉదయం 5:00 గంటలకు 3కే, 5కే, 10కే తలసేమియా రన్ నిర్వహిస్తు న్నామని వివరించారు. ఈ స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో దాత లు, మానవతావాదులు పాల్గొని వ్యాధితో బాధపడుతున్న చిన్నారు లకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. మీ రిజిస్ట్రేషన్ కోసం www.thalassemiarun.org, Book My Showలో కూడా పేర్లను నమోదుచేసుకోవచ్చని తెలిపా రు. అంతేకాకుండా తలసేమియా చిన్నారుల కోసం ఎన్టీఆర్ మెమోరియల్ అతి త్వరలో విజయవాడ కేంద్రంగా ఉచితంగా తలసేమియా కేర్ సెంటర్ ప్రారంభించబోతున్నామని తెలిపారు.

# రాజకీయ కక్షతో ఇళ్ల పట్టాలు నిలిపేశారు

- **వైసీపీ నేతలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు**
- **రీ సర్వేలో రికార్డులు తారుమారు... పట్టా భూమి కాస్తా అసైన్డ్ భూమిగా మార్పు**
- **సర్పంచ్, కార్యదర్శి కుమ్మక్కు... నిబంధనలు తుంగలో తొక్కి సొంత అకౌంట్లకు నిధులు జమ**
- **అధికారుల అండతో భూమి కబ్జా... చంపేస్తామంటూ బెదిరింపులు**
- **అర్జీలు స్వీకరించిన పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ గుప్తా, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ**
- **సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి మంత్రి టీజీ భరత్ గుప్తా, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం పరమాణుదొడ్డి తాండ గ్రామానికి చెందిన గంగనాయక్ అర్జీ... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మా గ్రామంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినప్పటికీ మా మూడు కుటుంబాలకు పట్టాలు రాకుండా స్థానిక వైసీపీ నాయకులు అడ్డుకున్నారు. తాను నిఖార్సైన టీడీపీ కార్యకర్తగా కావడంతో అన్యాయం చేశారు. జాబితాలో తమ పేర్లు ఉన్నప్పటికీ కేవలం రాజకీయ కక్షతో మాకు దక్కాల్సిన ఇళ్ల స్థలాలను నిలిపివేసి మమ్మల్ని ఇబ్బందులకు గురిచేశారు. తమరు దయ వుంచి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి.

ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం వైదన గ్రామానికి చెందిన రామకృష్ణ వినతి... సర్వే నెం.436/1, 2, 3ల్లో మాకు పూర్వీకుల నుంచి వచ్చిన వ్యవసాయ భూమి ఉంది. దానిని తరతరాలుగా ఈ సాగు చేసుకుంటున్నాం. ఇటీవల జరిగిన రీ-సర్వేలో ఆ భూమిని పొరపాటుగా వేరొకరి పేరు మీద నమోదు చేశారు. అంతటితో ఆగకుండా పట్టా భూమిని కాస్తా 'అసైన్డ్' భూమిగా రికార్డుల్లో చూపించారు. ఈ తప్పును సరిదిద్ది భూమిని తిరిగి నా పేరు మీద ఆన్‌లైన్ చేయాలని కోరుతూ ఇప్పటికే తహసీల్దారును సంప్రదించి అర్జీ అందజేశాను. మీ-సేవ ద్వారా కూడా దరఖాస్తు చేసుకున్నా అధికారుల నుంచి ఎటువంటి స్పందనా లేదు. నా భూమే కాకుండా పక్కన ఉన్న రైతుల భూములు కూడా ఒకరివి ఒకరికి తారుమారయ్యాయి. సదరు అధికారులపై చర్యలు తీసుకుని విచారణ జరిపించి రికార్డులను సరిచేసి కొత్త పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయాలి.

అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం మండలం నవాబుకోట గ్రామానికి చెందిన మంజునాథ్ అర్జీ... 14వ ఆర్థిక సంఘం నిధులతో పాటు పంచాయతీకి చెందిన ఇతర నిధులను గ్రామ అభివృద్ధి పనులకు వాడకుండా సర్పంచ్, కార్యదర్శి కుమ్మక్కై నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ నిధులను వారి సొంత బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకున్నారు. ఇది ప్రభుత్వ ధనాన్ని పక్కదారి పట్టించడమే కాకుండా గ్రామ అభివృద్ధిని కుంటుపరిచే చర్య. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనను గాలికి వదిలేసి కేవలం స్వలాభం కోసమే అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని నిధులను రికవరీ చేయాలి.

మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం వెంకటాపురానికి చెందిన భాస్కర్ వినతి... మా గ్రామంలో జలాకుంట్ల సుబ్బయ్య, జుజుంట్ల శ్రీనివాసులు అనే వ్యక్తులు నిల్వ చేసిన పసుపును తగలబెట్టి బోరు పైపులను, స్టార్టర్ పెట్టెలను జేసీబీతో పగులగొట్టి తీవ్ర నష్టం కలిగించారు. నాకున్న ఒక ఎకరం అసైన్‌మెంట్ భూమి (సర్వే నెం.1439-23) అక్రమంగా ఆక్రమించుకున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్థానిక వీఆర్వో, సర్వేయర్ ఆక్రమణదారులకే సహకరిస్తూ నాకు అన్యాయం చేస్తున్నారు. గొడ్డళ్లు, కొడవళ్లతో నాపై దాడికి దిగి చంపేస్తామని బెదిరించారు. వారి నుంచి ప్రాణాలు కాపాడుకోవడానికి పోలీసులను ఆశ్రయించినా అక్కడా నాకు సరైన సహకారం అందలేదు.

గుంటూరుకు చెందిన హరిప్రసాద్ అర్జీ... గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని ఏటుకూరు గ్రామంలో ఉన్న సర్వే నెం.25లో 2.40 ఎకరాలు, సర్వే నెం.27లో 37 ఎకరాలు... చేతుల చెరువు, మెరక భూమి ప్రైవేటు ఆమోదం పొందిన పట్టా భూమి. వీటికి సంబంధించి 10-03-1982న రిజిస్టర్డ్ అగ్రిమెంట్ జరగ్గా 17-08-1996 నాటికి పూర్తి స్వాధీనం పొందాను. ఇది పూర్తిగా వ్యక్తిగత పట్టా భూమి అయినప్పటికీ, అధికారుల పొరపాటు వల్ల గుంటూరు దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పరిధిలోని 22(ఎ)(1)(సి) నిషేధిత జాబితాలో చేర్చబడింది. ఈ భూమికి దేవదాయ శాఖతో ఎటువంటి సంబంధం లేదని గతంలోనే జిల్లా కోర్టు ఉత్తర్వులు కూడా ఉన్నాయి. తక్షణం ఈ భూమిని నిషేధిత జాబితా నుంచి విముక్తి కల్పించి, నా పేరిట ఎన్‌వోసీ మంజూరు చేయాలి.

కృష్ణ జిల్లా పెనమలూరు మండలం పోరంకి గ్రామానికి చెందిన వల్లూరుపల్లి జయప్రద అర్జీ... గతంలో ప్రభుత్వం నాకు పశ్చిమ గోదావరి జిల్లా పెదవేగి మండలం లక్ష్మీపురంలోని సర్వే నెం.556/2లో గల పది ఎకరాల భూమిలో 2 ఎకరాలు కేటాయించింది. నా పేరిట డి-ఫామ్ పట్టా, రైతువారీ పాస్ పుస్తకం మంజూరయ్యాయి. అప్పటి నుంచీ ప్రభుత్వానికి భూమి శిస్తు చెల్లిస్తూ సదరు భూమిని నా స్వాధీనంలోనే ఉంచుకున్నాను. ప్రస్తుతం వృద్ధాప్యం, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆ భూమిలో వ్యవసాయం చేయడం భారంగా మారింది. ఈ క్రమంలో ప్రభుత్వ జీవో నెం.691 (తేదీ: 26.07.1990) ప్రకారం ఆ భూమిని 'డి-రిజర్వ్' చేయవలసిందిగా గతంలో కలెక్టర్‌ను కోరాను. ఆయన సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ 'చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్'ని కూడా సంప్రదించాను. వారు ఈ విషయాన్ని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ నేటి వరకు కమిషనర్ కార్యాలయం నుంచి ఎటువంటి పురోగతీ లేదు. నాకు వృద్ధాప్యంలో అవసరమయ్యే వైద్య ఖర్చులకు ప్రస్తుతం వేరే ఆధారం లేదు. ప్రభుత్వం నాకు కేటాయించిన ఆ రెండు ఎకరాల భూమిని 'డి-రిజర్వ్' చేసినట్లయితే, ఆ భూమి ద్వారా వచ్చే ఆదాయంతో శేష జీవితాన్ని గౌరవంగా గడుపుతాను.

ఏలూరు జిల్లా భీమడోలు మండలం పోలసానిపల్లి గ్రామానికి చెందిన శెట్టి సత్యవతి అర్జీ... నా భర్త దివంగత శెట్టి రాజుకి అనకాపల్లి జిల్లా రోలుగుంటలో వారసత్వంగా భూమి (ఖాతా నెం. 1900) సంక్రమించింది. ఆయన మరణానంతరం నా పేరు మీద ఖాతా నెం.764గా మార్పు చెందింది. దీని కింద సర్వే నెం. 166-1లో 17 సెంట్లు, సర్వే నెం.71లో 10 సెంట్లు భూమికి సంబంధించి 2021లో రోలుగుంట తహల్దారు పట్టాదారు పాసు పుస్తకాన్ని జారీ చేశారు. రీ సర్వే సమయంలో సర్వే నెం.166-1 (17 సెంట్లు) భూమి పొరపాటున ఇతరుల పేరు మీద నమోదయ్యింది. దీనిపై అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయగా విచారణ జరిపిన రెవెన్యూ అధికారులు తప్పును సరిదిద్ది 14.7.2025న నా పేరుతో కొత్త పాసు పుస్తకాన్ని అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో ఆ భూమికి దూరంగా ఉంటున్నాను. అందులో నాటిన మామిడి మొక్కలను దురాక్రమణల నుంచి కాపాడుకోవడం కోసం ఫెన్సింగ్ (కంచె) ఏర్పాటు చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాను. అయితే నా మరుదులైన శెట్టి రమణారావు, శెట్టి ఎర్రినాయుడు, శెట్టి లోవరాజు అడ్డుపడుతున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలి.

సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం నారిపల్లి గ్రామానికి షేక్ హసన్ పీరా విజ్ఞప్తి... గతంలో వంక పోరంబోకు భూమిని కొనుగోలు చేసి అందులో పంటలు పండించుకుంటూ నా కుటుంబం జీవించేది. గత ప్రభుత్వ హయాంలో (2019 నుండి) సరైన ఆదరణ లేక, ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లల బతుకుదెరువు కోసం బెంగళూరుకు వలస వెళ్లాల్సి వచ్చింది. గతంలో ఆయిల్ ఇంజన్ ద్వారా సాగు చేసేవారు. ప్రస్తుతం ఆ యంత్రాలు పాడైపోయి విడి భాగాలు దొరకని స్థితిలో వాటిని అమ్ముకోవాల్సి వచ్చింది. ఇప్పుడు వంకలో నీళ్లు సమృద్ధిగా ఉన్నా విద్యుత్ సౌకర్యం లేక పంటలు పండించుకోలేని పరిస్థితి నెలకొంది. ముగ్గురు కొడుకులున్నా అందరికీ కలిపి ఒకే చిన్న ఇల్లు ఉంది. సొంత భూమి, కనీసం ఇంటి స్థలం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. మేము సాగు చేసుకుంటున్న భూమికి పట్టా మంజూరు చేసి ఆన్‌లైన్ చేయాలి.

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం పరమాణుదొడ్డి తాండ గ్రామానికి చెందిన గంగనాయక్ అర్జీ... 2001లో దేవి భాయ్ అనే మహిళ గ్రామ ఉమ్మడి దారిని ఆక్రమించి ఇల్లు నిర్మించుకుంది. పాత దారులన్నీ వారి ఇంటి స్థలంలో కలిపేసుకున్నప్పటికీ, ఇప్పుడు మళ్లీ మా స్థలంలో నుంచి దారి ఉందని రౌడీయిజం చేస్తున్నారు. దారి లేని చోట దారి ఉన్నట్లుగా కొంతమంది ప్రభుత్వ అధికారులు, వైసీపీ నాయకులతో చేతులు కలిపి తప్పుడు ఎండార్స్‌మెంట్లు, దొంగ మ్యాపులు సృష్టిస్తున్నారు. భూమి పాత పట్టాలను, రికార్డులను పరిశీలించాలని ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్నా అధికారులు పట్టించుకోవట్లేదు. రీ సర్వే పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారు.

పై వాటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని ఇంకొందరు అభ్యర్థనలు అందించారు.

# పూలే స్ఫూర్తితో కూటమి పాలన

- బీసీలకు సీఎం చంద్రబాబు అగ్రతాంబూలం
- జగన్ అసమర్థ పాలనతో నష్టపోయిన ఆ వర్గాలు
- అమరావతిలో పూలే స్మృతివనం ఏర్పాటు చేస్తాం
- బీసీ సంక్షేమ, చేనేత జౌళి మంత్రి సవిత
- పూలే స్ఫూర్తితో టీడీపీ ఆవిర్భావం : మంత్రి అచ్చెన్న
- త్వరలో బీసీ రక్షణ చట్టం అమలు: కొల్లు రవీంద్ర
- విజయవాడలో రాష్ట్రస్థాయిలో ద్విశతాబ్ది జయంతి
- వివిధ రంగాలకు చెందిన 11 మందికి సత్కారం



విజయవాడ (చైతన్యరథం): తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివా రం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి (ద్విశతాబ్ది) రాష్ట్రస్థాయి వేడుకలు శనివారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. మంత్రులు ఎస్.సవిత, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో మంత్రి సవిత మాట్లాడుతూ మహ్మా త్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. రూ.500 కోట్లతో ఎంజేపీ గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామన్నారు. ఆరు ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలను ఇంటర్మీడియట్ కళాశాలలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అమరావతిలో మహా త్మా జ్యోతిరావు పూలే స్మృతివనం ఏర్పాటు చేయనున్నామని, ఇందుకు స్థల అన్వేషణ చేస్తున్నామని తెలిపారు. బీసీలకు సీఎం చంద్రబాబు అగ్రతాంబూలం వేస్తే, జగన్ ప్రభుత్వం బీసీలను వేధించి అణగదొక్కిందని మండిపడ్డారు. జగన్ పాలనలో బీసీలు తీవ్రంగా నష్టపోయారని మండిపడ్డారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించినందుకు తనతో పాటు మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర సహా ఎందరో నేతలపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని అన్నారు. సీఎం చంద్రబాబు రాకతో బీసీలకు మంచిరోజులు ప్రారంభమ య్యాయన్నారు. చంద్రబాబు 'ఒక కుటుంబం – ఒక పారిశ్రా మికవేత్త' అనే సంకల్పంతో బీసీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం అమలు చేయనున్నారని తెలిపారు.

**జగన్ హయాంలో బీసీ మంత్రులకు అవమానం**

మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ పూలే సామాజిక సంస్కరణలు నేటికీ భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తు న్నాయని కొనియాడారు. ఆయన పోరాటం సమాజంలో సమాన త్వానికి బాటలు వేసింది. స్వర్గీయ ఎన్టీఆర్ నుంచి, చంద్రబాబు వరకు బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని, బీసీలకు రాజ్యా ధికారం కల్పించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారన్నారు. మంత్రి వర్గంలో ఎనిమిది మంది బీసీలకు ప్రాధాన్యత కల్పించారని తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా కేంద్రంలో 27 మంది బీసీ మంత్రులు ఉండటం గర్వకారణమన్నారు. 127వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్రాలకు బీసీలను గుర్తించే అధికారాన్ని కల్పించ డాన్ని మంత్రి స్వాగతించారు. గత ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ పేరుతో మోసం చేసిందని, బీసీ నాయకులను వేధించిందని విమర్శించారు. జగన్ క్యాబినెట్‌లో సమర్థత పేరుతో బీసీ మంత్రులను మాత్రమే మార్చారని మండిపడ్డారు. బీసీలు కులాల పేరుతో విడిపోకుం డా ఐక్యంగా ఉండాలని, అదే మహాత్మా జ్యోతిబా పూలేకు నిజమైన నివాళి అవుతుందని పిలుపునిచ్చారు. జగన్ ప్రభుత్వంలో బీసీ మంత్రులు తీవ్ర అవమానాలకు గురయ్యారని పేర్కొన్నారు.

**పూలే స్ఫూర్తితో ఎన్టీఆర్ పాలన : మంత్రి అచ్చెన్నాయుడు**

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పూలే ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. 1982లో స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీని స్థాపించిన తర్వాతే బీసీలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో గౌరవ ప్రదమైన గుర్తింపు లభించిందని గుర్తు చేశారు. ఆ కాలం నుండి బీసీల అభివృద్ధికి పునాది పడిందన్నారు. రాష్ట్రంలో బీసీ వర్గాల విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ వందల సంఖ్యలో రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు. చంద్రబాబు నాయకత్వం లో బీసీల సమగ్ర అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**బీసీలకు చట్టంతో రక్షణ : మంత్రి కొల్లు రవీంద్ర**

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా విద్య, సామాజిక సమానత్వం కోసం పోరాడిన తొలి మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. 1982లో ఎన్టీఆర్ పార్టీ స్థాపన అనంతరం బీసీలకు రాజకీయంగా గుర్తింపు లభించిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల అమలు ద్వారా అనేక మంది బీసీ నాయకులు ఎదిగే అవకాశం పొందారని తెలిపారు. గత ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని విస్మరించడంతో పాటు అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల రక్షణ కోసం ప్రత్యేకంగా "రక్షణ చట్టం" తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు, ఎమ్మెల్యే వర్ల కుమారరాజా పాల్గొన్నారు. ముందు గా మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రులు ఘన నివాళులర్పించారు.

**11 మంది ప్రముఖులకు సత్కారం**

వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న 11 మంది బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రతిభావంతులను మంత్రి సవిత సత్కరించారు. వారిలో దండముడి సుమతి(మృదంగం), ఎన్.వే ముల కుమారి(సామాజిక సేవ), శాంతి(సేవా రంగం), నాగిడి గాయత్రి(స్విమ్మింగ్), దాసరి తాతారావు(జానపద గాయకుడు), బొల్లెం రామారావు (కళాకారుడు), పోతబత్తుల లక్ష్మణరావు (చేనే త, రంగ స్థల కళాకారుడు), పామర్తి శివ నాగారావు(సూక్ష్మ శిల్ప కళ), డి.రాజకుమార్ వడియార్(శిల్ప కళ), డాక్టర్ మీగడ రామలింగ స్వామి(సాహిత్యం), దళవాయి శివమ్మ(కళలు)ను మంత్రి సవిత సత్కరించి, మెమొంటో అందజేశారు. వారితో పాటు కార్పొరేషన్ చైర్మన్లను కూడా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారా యణ, కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు రెడ్డి అనంత కుమారి, నందం అబద్ధయ్య, వీరంకి వెంకట గురుమూర్తి, పేరేపి ఈశ్వర్, మల్లె ఈశ్వరరావు, రుద్రకోట సదాశివరాం, కూడిపూడి సత్తిబాబు, ఆర్.వెంకట రమణప్ప, ఎర్రిబోతు రమ ణారావు, వెంకటేశ్వరరాజు, వెంకటలక్ష్మి, కె.పార్వతమ్మ, లక్ష్మీ నారాయణ, కె.పాపారావు, ఆకాశపు స్వామి, పలువురు డైరెక్టర్లు, బీసీ సంక్షేమ శాఖాధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే

**ఘన నివాళులర్పించిన మంత్రి అచ్చెన్న**



అమరావతి (చైతన్యరథం): భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహా సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అస్పృశ్యత, కుల వివక్ష, బాల్య వివాహాలు వంటి సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన ధైర్యంగా పోరాడి అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేశారన్నారు. పూలే జయంతి సందర్భంగా విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన పూలే ప్రతిమకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మిన పూలే 1848 నుంచే బాలికలు, వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలను ప్రారంభించి విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, కార్మికుల సంక్షేమంపై ఆయన చూపిన దృష్టి విశేషమ న్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేంత వరకు నిజమైన స్వేచ్ఛ సాధ్యం కాదు అన్న పూలే సిద్ధాంతాన్ని మంత్రి ప్రస్తావించారు. ఈ దిశగా ఆయన స్థాపించిన సత్యశోధక సమాజ్ సామాజిక సంస్కరణలకు దిశానిర్దేశం చేసిన గొప్ప ఉద్యమమని తెలిపారు. దేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే సేవలు అమోఘమని, ఆమె బాలికా విద్యా వికాసానికి చేసిన కృషి అపారమన్నారు. మహాత్మా పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన దారిలో ప్రజలు నడవాలని మంత్రి పిలుపునిచ్చారు.

## బనగానపల్లిలో పూలేకు ఘన నివాళి

**- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

బనగానపల్లి (చైతన్యరథం): సామాజిక విప్లవకారుడు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతిని బనగానపల్లిలోని మంత్రి బీసీ జనార్దనరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా విద్య కోసం దేశంలో తొలి పాఠశాలను స్థాపించిన ఘనత జ్యోతిరావు పూలే– సావిత్రిబాయి పూలే దంపతులకే దక్కుతుందన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పూలే చేసిన పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి ఎంతో అవసరమన్నారు. అణగారిన వర్గాల కోసం ఆయన అనునిత్యం శ్రమించారన్నారు. పూలే ఆశయాల బాటలో కూటమి ప్రభుత్వం నడుస్తోందని, బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఈ ఏడాది బలహీనవర్గాల కోసం రూ.51వేల కోట్ల భారీ బడ్జెట్ ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు.



'బీసీ సబ్ ప్లాన్ కింద రూ.15 వేల కోట్ల ఖర్చు చేశాం. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. గత ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి తగ్గించి అన్యాయం చేస్తే, మా ప్రభుత్వం బీసీలకు అండగా నిలుస్తోంది. బీసీలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా తోడ్పాటు అందించిన ఏకైక టీడీపీ' అని మంత్రి జనార్దన్‌రెడ్డి స్పష్టం చేశారు.



## పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

***కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్***

రామచంద్రాపురం(చైతన్యరథం): సమాజంలో అణగారిన వర్గా ల అభివృద్ధి, మహిళ విద్య కోసం విశేష కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే నేటి తరానికి ఆదర్శమని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. పూలే ద్విశత జయంతి సందర్భం గా రామచంద్రపురం పట్టణంలో మున్సిపల్ కార్యాలయం, స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఆర్టీసీ ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన చలివేంద్రం, పులిహార పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్‌రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూషన్ గౌరవప్రదమైన బాధ్యత

- **చట్టాలు, న్యాయవ్యవస్థపై నమ్మకం పెరిగింది**
- **పోక్సో కేసుల్లో శిక్షలు పడేలా చర్యలు**
- **హోంమంత్రి వంగలపూడి అనిత**
- **ప్రతిభ కనబరిచిన పీపీలకు సన్మానం**

విశాఖపట్నం(చైతన్యరథం): చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజల కు నమ్మకం పెరిగిందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొ న్నారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ ఒక గౌరవప్రదమైన బాధ్యత అని ఆమె ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో కఠిన చర్యలు తీసుకుంటూ నిందితులకు బెయిల్ లేకుండానే శిక్షలు పడేలా చర్యలు తీసుకుం టున్నామని స్పష్టం చేశారు. శనివారం విశాఖపట్నంలో ఆంధ్రప్రదే శ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హోంమంత్రి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రామకోటేశ్వ రరావుతో పాటు సుమారు 200 మంది ప్రాసిక్యూషన్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కన బరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు హోంమంత్రి అభినందనలు తెలిపారు. ఈ వర్క్‌షాప్ సమాజానికి ఉపయోగపడేలా ఉందని పేర్కొన్నారు. ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమం లో భాగంగా 900 మంది పిల్లలను రక్షించామని, విదేశాల్లో చిక్కుకున్న 180 మందిని సురక్షితంగా తిరిగి తీసుకువచ్చామని వివరించారు. పోలీస్ శాఖలో నూతన సాంకేతికతతో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. పోలీస్, న్యాయవ్యవస్థలు సమన్వ యంతో పటిష్ఠంగా పనిచేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, అదే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.



## ప్రభుత్వ నిబంధనల మేరకే అప్పన్న చందనోత్సవం

**- స్లాట్ల ప్రకారమే దర్శనాలకు రావాలి**
**- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



విశాఖపట్నం (చైతన్యరథం): కలెక్టరేట్‌లో సింహాచలం అప్పన్న స్వామి చందనోత్సవంపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, స్థానిక ఎమ్మెల్యేలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రభుత్వ నియమాల ప్రకారం చందనోత్సవం నిర్వ హిస్తాం. అశోక్‌గజపతిరాజు కుటుంబసభ్యులకు తొలుత నిజరూప దర్శనం కల్పిస్తామని తెలిపారు. తొలుత పూసపాటి వంశస్థులు అప్పన్నను దర్శించుకుంటారు. దర్శనాల కోసం 5 క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నాం. ఒకేసారి 25 వేల మంది దర్శనం చేసుకు నేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఈసారి దర్శన టికెట్లు, వాహనాల పాస్‌లపై క్యూఆర్ కోడ్ ఉంటుందని తెలిపారు. నిజరూప దర్శన టికెట్లు ఈనెల 16 నాటికి కలెక్టరేట్‌కు చేరుతా యి. ఈసారి 70 శాతం దర్శన టికెట్లు ఆన్‌లైన్‌లో విక్రయిస్తామని వివరించారు. భక్తులు స్లాట్ల ప్రకారమే దర్శనాలకు రావాలి.. అప్పటికప్పుడు వచ్చే భక్తులకు కొన్ని ఇబ్బందులు రావచ్చు. ఒక సారి క్యూలైన్ నిండితే 21 వేల మంది దర్శనాలు చేసుకోవచ్చు. ఏఐ పరిజ్ఞానంతో చందనోత్సవంలో పాల్గొనే భక్తుల సంఖ్య లెక్కి స్తామని తెలిపారు.

## పాలకొల్లులో విద్యార్థులకు సైకిళ్లు

**చెట్టినాడ్ సీఎస్ఆర్ నిధులతో పంపిణీ**
**పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): నియోజకవర్గంలో 9వ తరగతి విద్యార్థులకు మంత్రి నిమ్మల రామానాయుడు ఉచితంగా 142 సైకిళ్లు పంపిణీ చేశారు. నాలుగో విడతలో చెట్టినాడ్ సిమెంట్ సీఎస్ఆర్ నిధులతో వాటిని అందజేశారు. చెట్టినాడ్ సిమెంట్ సంస్థ ఎండి ముత్తయ్య సేవాభావంతో విద్య, వైద్య రంగాల్లో అందిస్తున్న విస్తృత సేవలను అభినందించారు. రాష్ట్ర విభజన కన్నా గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ చేసిన ఆర్థిక నష్టమే ఎక్కువ. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీల కలయికతో అభివృద్ధి, సంక్షేమం అందిస్తున్నాం. గత ఐదేళ్లు రాక్షస, నియంతృత్వ, కక్షలు, కేసులు, వేధింపులతో పాలన సాగింది. 2019-24 వైసీపీ ఐదేళ్లలో నాపై 25 పోలీసు కేసులు నమోదైతే అంతకుముందు ఒక కేసు కూడా లేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నాం. పనిచేసే మంచి కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలి. కూటమి ప్రభుత్వం నిరంతర పాలనలోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్దఎత్తున వస్తాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పన దిశగా మా ప్రభుత్వం పనిచేస్తుంది. చంద్రబాబు పీ4 పిలుపును అందుకుని సీసీఎల్ ప్రొడక్ట్స్ సంస్థలు సీఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలు జరిపేందుకు ముందుకువస్తున్నాయని తెలిపారు.

## ప్రయాణ భారం తగ్గించేందుకే సైకిళ్ల పంపిణీ

- **దాతల సాయంతో 10,874 మందికి పంపిణీ**
- **దెబ్బతిన్న టిడ్కో ఇళ్లను పునరుద్ధరిస్తున్నాం**
- **మినీ బైపాస్ నిర్వాసితులకు మౌలిక సదుపాయాలు**
- **విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



అద్దంకి(చైతన్యరథం): ప్రయాణ భారంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎవరూ విద్యకు దూరం కాకూడదనే ఉద్దే శంతో అద్దంకి నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం అద్దంకి నియోజకవర్గం, జె పంగులూరు మండలం, కొండమూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ రాజాబాబుతో కలసి ప్రారంభించారు. తొలుత ముప్పవరం ఆర్ అండ్‌బీ రోడ్డు నుంచి కొండమూరు వరకు రూ.45 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును, రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, సైడు కాలువ లను ప్రారంభించారు. అనంతరం రూ.40 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతి అమ్మవారి విగ్రహాన్ని ప్రారంభించడంతో పాటు మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల చెందిన 100 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లల్లో చదివే విద్యార్థులు ప్రయాణ భారంతో విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో నియోజకవర్గ పరిధిలో విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. దాతల సహకారంతో ఇప్పటివరకు నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న సుమారు 10,874 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం అద్దంకి సమీపంలో నిర్మిస్తున్న టిడ్కో భవనాలను స్వయంగా వెళ్లి పరిశీలించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం మరింత వేగంగా పూర్తి కావా లని సంబంధిత అధికారులను ఆదేశించారు. 2014లో అద్దంకి నియోజకవర్గం పరిధిలో సుమారు 15 ఎకరాల విస్తీర్ణంలో 960 మందికి ఇళ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వైసీపీ ప్రభు త్వం టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని నిలిపివేసిందని ఆరోపించారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు మళ్లీ ప్రారంభించామని వివరించారు. సరైన నిర్వహణ లేక కొన్ని చోట్ల దెబ్బతిన్న టిడ్కో ఇళ్లతో పాటు మౌలిక సదుపాయాలు కూడా దెబ్బతిన్నాయని మంత్రి తెలిపారు. వాటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. సింగరకొండ సమీపంలో మినీ బైపాస్ నిర్వాసితులైన 80 మందికి రెండు సెంట్ల చొప్పున ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని వివరిం చారు. త్వరలోనే ప్రతి ఇంటికి విద్యుత్ కనెక్షన్, మంచినీటి సదుపాయాలను అందిస్తామని చెప్పారు.

## పోలీసు ముసుగులో కామాంధుడు

### మహిళలు, విద్యార్థినులే టార్గెట్

**- కోరిక తీర్చాలని బెదింపులు, వీడియోలు**
**- ఆటో డ్రైవర్‌తో కలిసి అరాచకాలు**
**- మాచర్ల ఏఎస్సై శ్రీనివాసరావు సస్పెన్షన్**



పల్నాడు (చైతన్యరథం): పోలీసులు సమాజానికి రక్షణ కవ చం లాంటి వారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సంఘ విద్రోహ శక్తులను ఎప్పుడూ అడ్డుకుంటుంటారు. అలాంటి పోలీసులే గాడి తప్పుతూ అకృత్యాలకు పాల్పడుతున్నారు. వృత్తికే కళంకం తెస్తున్నారు. పల్నాడు జిల్లా మాచర్ల ఏఎస్సై శ్రీనివాసరావు వ్యవహారాలు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో చివరికి సస్పెన్షన్‌కు గురయ్యాడు. నియోజకవర్గంలో పర్యాటక ప్రదేశాలకు వెళ్లే విద్యార్థినిలు, మహిళలను వేధిస్తుండడంతో ఉన్నతాధికారులు అతనిపై చర్యలు తీసుకున్నారు. పర్యాటక ప్రదేశాలకు వెళ్లే ప్రేమ జంటల వీడియోలు తీసి బెదిరింపులకు దిగేవాడు. అడిగినంత డబ్బు ఇవ్వాలని, ఆపై తన కోరిక తీర్చా లని బెదిరించేవాడు. తాను చెప్పినట్లు వినకపోతే వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తానంటూ హెచ్చరించేవాడు. మాచర్ల మండలానికి చెందిన ఓ ఆటోడ్రైవర్ కూడా ఏఎస్సైకు సహకరిం చాడు. వీడియోలు తీసి శ్రీనివాసరావుకు పంపేవాడు. వీరిద్దరూ కలిసి ఈ దందా నిర్వహించేవారు. ఇటీవల స్థానిక వ్యాపారి ఒక రు ఓ మహిళతో వెళ్లారు. వారిద్దరు సన్నిహితంగా ఉన్న వీడియోల ను తీసి నగదు వసూలు చేశారు. పర్యాటక ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉండడం, అతని ఆగడాలు పెరిగిపోవడంతో పాపం పండి వారి దందా వెలుగులోకి వచ్చింది. దీంతో విచారణ చేపట్టి ఏఎస్సై శ్రీనివాసరావును విధుల నుంచి తొలగించారు.

## రామచంద్రాపురంలో ప్రజాదర్బార్

**- వినతులు స్వీకరించిన మంత్రి సుభాష్**



రామచంద్రాపురం (చైతన్యరథం): ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రా పురం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రికి తెలియజేశారు. ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగ పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు కోరుతూ మొత్తం 48 అర్జీలు అందాయి. ప్రతి వినతి పత్రాలను పరిశీలించి అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై ఎటువంటి ఆలస్యం సహించబోమని స్పష్టం చేస్తూ, పరిష్కారం దిశగా వేగంగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండటం తన ప్రాథమిక బాధ్యత అని, ప్రజల నమ్మకాన్ని నిలబె ట్టుకునేలా ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు,కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, రూరల్ మండలా ధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కూటమి పార్టీ నాయకులు, అర్జీదారులు పాల్గొన్నారు.



## అమరావతిపై తప్పుడు లెక్కలతో

# వైసీపీ విషప్రచారం

- వాస్తవాలివో..మంత్రి నారాయణ కౌంటర్
- జనాలను పక్కదారి పట్టిస్తున్నారని మండిపాటు
- అమరావతి వందశాతం సెల్ఫ్ సస్టైనబుల్ సిటీ
- జగన్ సైకో మెంటాలిటీతో వ్యవహరిస్తున్నారు
- మావిగన్ పేరుతో పెట్టుబడిదారులను తరిమే కుట్రలు
- చంద్రబాబుది విజన్... జగన్‌ది విషమని ధ్వజం

విజయవాడ (చైతన్యరథం): అమరావతి విషయంలో సీఎం చంద్రబాబుది విజన్ అయితే..వైసీపీ అధినేత జగన్‌ది విషప్రచార మని పురపాలక మంత్రి పొంగూరు నారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అమరావతిపై తప్పుడు లెక్కలు చూపిస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని వాస్తవాలు వివరిస్తూ ధ్వజమె త్తారు. రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా ఉంటే సహించలేక సైకోలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. అమరావతి క్యాపిటల్ సిటీపై వైసీపీ నాయకులు ఒక్కొక్కరు ఒక్కో మాట మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2014-19లో ప్రతిపక్ష నాయ కుడిగా ఉన్న జగన్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అమరావతికి ఒప్పుకుని అధికారంలోకి రాగానే మూడు రాజధానులంటూ మూడు ముక్క లాట ఆడి ప్రజలను గందరగోళానికి గురిచేశారు. రైతులపై అనేక కేసులు పెట్టి కోర్టులు చుట్టూ తిప్పారు. మహిళలని కూడా చూడకుండా బూటు కాలుతో తన్నారు.

అమరావతిని అడ్డుకున్నారు. పార్లమెంట్‌లో అమరావతిపై చట్టం చేస్తున్న సమయంలోనే మావిగన్ పేరుతో కొత్త ప్రతిపాదనను ఆ పార్టీ అధ్యక్షుడు తెరమీదకు తీసుకొచ్చారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణా లపై జనాలను తప్పుదోవ పట్టించేలా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరులో లేని రేట్లతో ఇక్కడ నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. తెలంగాణ సెక్రటేరియ ట్, పార్లమెంట్ నిర్మాణానికి అయ్యే ఖర్చు కంటే ఎక్కువ ఖర్చు పెడుతున్నారని పదేపదే అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. అసలు వాస్తవ లెక్కలు ఇలా ఉన్నాయి.

### తెలంగాణ సెక్రటేరియట్, పార్లమెంట్‌కు ఖర్చు లెక్కలివిగో

తెలంగాణ సెక్రటేరియట్‌ను మొదట్లో 7 లక్షల చదరపు అడుగుల నిర్మాణానికి 615 కోట్లతో టెండర్లు పిలిచారు. ఆ తర్వాత 10 లక్షల 34 వేల చదరపు అడుగులకు పొడిగించారు. దానికి అయిన మొత్తం ఖర్చు 1,423 కోట్లు. అంటే ఒక్కో చదరపు అడుగుకి సుమారు రూ.13,763 ఖర్చయింది. అదేవిధంగా పార్లమెంటు భవనాన్ని 6.94 లక్షల చదరపు అడుగుల్లో నిర్మించే లా ప్లాన్ చేశారు...భవనం నిర్మాణానికి ముందుగా రూ.862 కోట్లతో టెండర్లు పిలిచారు. డీవియేషన్స్, ఇతర పనులు అన్నీ పూర్తయ్యేసరికి మొత్తం ఖర్చు రూ.1174 కోట్లు అయింది. అంటే చదరపు అడుగుకి రూ.16,916 అయింది. సాధారణంగా కట్టుకునే ఇళ్లు లేదా విల్లాలకు రూ.4000, రూ.4500 మాత్రమే ఖర్చు వుతుంది...కానీ ఫ్లోర్లు పెరిగే కొద్ది ఖర్చు పెరగడంతో పాటు ఐకానిక్ భవనాలుగా నిర్మించడం, ఆ భవనాలకు అవసరమైన ఎంఈపీ పనులకు కలిపి ఖర్చు ఎక్కువ అవుతుంది...కానీ అదేమీ చెప్పకుండా ఇష్టానుసారం తప్పుడు లెక్కలు చూపిస్తూ ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని లెక్కలు చెబుతూ వివరించారు.

### జాతీయ రహదారుల నిర్మాణానికి

అలాగే జాతీయ రహదారుల నిర్మాణానికి తక్కువ ఖర్చవు తున్నప్పుడు అమరావతిలో నిర్మాణాలకు ఎందుకు ఎక్కువ ఖర్చవు తుందని ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారి వేయడం అంటే కేవలం రోడ్డు నిర్మాణం మాత్రమే. కానీ అమరావతిలో రోడ్లతో పాటు పక్కనే డ్రైన్లు, మంచినీటి పైపులైన్లు, విద్యుత్ లైన్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలకు కలిపి టెండర్లు పిలుస్తున్నాం.. అందుకే అమరావతిలో రోడ్ల నిర్మాణానికి ఎక్కువ ఖర్చవుతుందని తెలిపారు. పార్లమెంట్‌లో అమరావతికి చట్టబద్దత రావడంతోనే దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలు ప్రశాంతంగా ఉండకూడదని మళ్లీ మావిగన్ అంటున్నాడు.

### వైసీపీ నిర్వాకంతోనే పెరిగిన నిర్మాణ వ్యయం

2014-19లో భవనాల నిర్మాణాలు పూర్తయి ఉంటే ఇప్పుడు ఖర్చు బాగా తగ్గిపోయేది. అప్పట్లో జీఎస్టీ 12 శాతం ఉంటే ప్రస్తుతం జీఎస్టీ 18 శాతానికి పెరిగింది. అలాగే 2014-19లో బిటుమెన్ టన్నుకి రూ.24,470 ఉండగా..ప్రస్తుతం రూ.44,862 ఉంది..అంటే 83.33 శాతం పెరిగింది. మెటల్ క్యూబిక్ మీటర్ కు నాడు రూ.1365 ఉండగా.. నేడు రూ.1676లు ఉందన్నారు. అమరావతిలో పిలిచే టెండర్ల రేట్లను ఎస్ఎస్ఆర్ రేట్లు ప్రకారమే పిలుస్తున్నామని తెలిపారు. 2014-19లో టన్ను స్టీల్ ధర రూ.57,299 ఉండగా.. ఇప్పుడు రూ.80,234లుగా ఉంది.. అంటే 40.03 శాతం పెరిగింది..ఇలా ధరలు పెరగడం వల్ల నిర్మా ణ వ్యయం బాగా పెరిగిపోయిందని తెలిపారు.

### ఒకే వర్గానికి కాంట్రాక్టులు అవాస్తవం

అమరావతిలో నిర్మాణ కాంట్రాక్టులన్నీ ఒకే వర్గానికి ఇచ్చేశా రనే ఆరోపణల్లో కూడా వాస్తవం లేదు. ఎంతో మంది కాంట్రాక్టర్లు అమరావతి పనుల్లో భాగస్వాములయ్యారు. అన్నీ పారదర్శకంగా ఆన్‌లైన్‌లో టెండర్లు పిలిచాం. జాతీయ, అంతర్జాతీ య స్థాయి వారికి కూడా టెండర్‌లో పాల్గొనే అవకాశం కల్పించినట్లు చెప్పారు.

### రైతుల ప్లాట్ల రిజిస్ట్రేషన్లు దాదాపు పూర్తి

రాజధానిలో భూములిచ్చిన రైతుల్లో 98.6 శాతం మందికి రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించాం. మొత్తం 31,158 మంది రైతులు భూములివ్వగా 30,074 మందికి ప్లాట్లు కేటాయింపు పూర్తయింది. ఇంకా కేవలం 651 మందికి ప్లాట్లు కేటాయించాల్సి ఉంది. భూములిచ్చిన రైతులకు 70,790 ప్లాట్లు కేటాయించగా.. 62,942 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తయింది. మిగిలిన 7848 మందికి వివిధ కారణాలతో రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉందని తెలిపారు.

### అమరావతిలో పూర్తవుతున్న భవనాల నిర్మాణాలు

అమరావతిలో ప్రజాప్రతినిధులు, అధికారుల నివాసాలు దాదా పు పూర్తయ్యాయి. ఇప్పటికే ఎమ్మెల్యేల నివాసాలు పూర్తి కాగా ఈనెల 15 లేదా 20వ తేదీ నాటికి ఆ ఇళ్లను జీఏడీకి అప్పగిస్తాం. ఎమ్మెల్సీలు, ఐఏఎస్ ఆఫీసర్ టవర్స్ కూడా ఈ నెలాఖరుకి పూర్తవుతాయి. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ డీ ఆఫీసర్ల క్వార్టర్లు మరో రెండు నెలల్లోగా పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగిస్తామని స్పష్టం చేశారు.

### అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ సిటీ

అమరావతి ప్రాజెక్ట్ డిజైన్ చేసిన సమయంలోనే సెల్ఫ్ సస్టైనబుల్ సిటీగా ఉండేలా డిజైన్ చేశాం. సింగపూర్ లేఅవుట్ ప్లాన్ ఇచ్చినప్పుడు 5 వేల ఎకరాలు మిగిలేటట్టుగా డిజైన్ చేయడం జరిగింది. 5 వేల ఎకరాలతో పాటు మిగిలిన భూమిని స్కూల్స్, హాస్పిటల్స్, కాలేజీలకు కేటాయిస్తున్నాం. 2014-19 లో ల్యాండ్ పూలింగ్ సమయంలో అభివృద్ధి చేయని భూమి ధర ఎకరా రూ.7 లక్షల నుంచి రూ.25 లక్షలుగా ఉండేది. ప్రస్తు తం ఎకరం రూ.10 కోట్లు ఉంది. భవిష్యత్తులో రేట్లు పెరుగు తాయి. అంటే ఎకరా రూ.20 కోట్లు పలుకుతుంది..కనీసం రూ.50 వేల కోట్లు ఈ భూమిని అమ్మడం ద్వారా సీఆర్డీఏకు వస్తుంది..ఈ నిధులతోనే అప్పులు తీరుస్తాం తప్ప ప్రజలు కట్టే టాక్సులతో అమరావతి అప్పులు తీర్చేది లేదని స్పష్టం చేశారు.

### చంద్రబాబుది విజన్...జగన్ ది విషం

హైదరాబాద్ అభివృద్ధి తరహాలో అమరావతి అభివృద్ధిలో విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అయితే..జగన్ విషం కక్కే పనిలో ఉన్నారు. మావిగన్ అంటూ సొంత పేపర్‌లో రోజుకొక రకంగా రాసుకుంటున్నారు. మళ్లీ పెట్టుబడిదారులను రాష్ట్రానికి రాకుండా రాష్ట్రం అభివృద్ధి చెందకుండా ఉండాలనే ఉద్దేశంతోనే మావిగన్ ప్రతిపాదన తీసుకొచ్చి గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. 2028 ఆగస్టుకి బేసిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పూర్తవుతుం ది. రోడ్లు, డ్రైన్స్, వాటర్, సీవరేజ్, ఎలక్ట్రిసిటీ..సౌకర్యాలు కల్పి స్తే పెట్టుబడులు రాష్ట్రానికి వస్తాయి. అందుకే పక్కా ప్రణాళికతో అమరావతి నిర్మాణం పూర్తి చేసేలా ముందుకెళు తున్నామని చెప్పారు.

# ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సౌర వెలుగులు

- రాయచోటిలో తొలి దశలో 2,784 యూనిట్లు
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి(చైతన్యరథం): ఎస్సీ, ఎస్టీ పేదల ఇళ్లను సౌర వెలు గులతో నింపి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతతో కృషిచేస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దేవగుడిపల్లె గ్రామంలోని బాపూజీ నగర్‌లో ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల గృహాలకు పీఎం సూర్యఘర్ పథకం కింద అమర్చిన 2 కిలోవాట్ సామర్థ్యం గల సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లను జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌తో కలిసి పాల్గొని ప్రారంభించారు. 36 మంది లబ్ధిదారుల గృహాలపై ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ యూనిట్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయచోటి డివిజన్‌లోని ఆరు మండలాల్లో తొలి దశలో 2,784 యూనిట్లు మంజూరు కాగా ఇప్పటికే వంద ఇళ్లపై వీటి ఏర్పాటు పూర్తయింది. చిన్నమండెం మండలంలో 68 పూర్తయ్యాయి.

దేవగుడిపల్లె గ్రామం బాపూజీనగర్ కాల నీలో 36 కుటుంబాల ఇళ్లపై అన్ని పనులు పూర్తిచేశారు. ఎస్సీ, ఎస్టీ గృహాలకు 200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ స్వావలంబన సాధనలో ఈ పథకం కీలకంగా మారుతుందని పేర్కొన్నారు.

### పూలేకు ఘననివాళి

రాయచోటి పట్టణం మాసాపేట బ్రిడ్జి వద్ద జ్యోతి రావు పూలే విగ్రహానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, యువనాయకులు మౌర్యారెడ్డి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మండిపల్లి మీడియాతో మాట్లాడుతూ పూలే వారి యొక్క ఆశయాలు, స్ఫూర్తితో భారతదేశం ముందుకు వెళుతుంద న్నారు. సామాజిక సమా నత్వం కోసం చేసిన కృషికి గుర్తుగా జయంతిని ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల సోలార్ కనెక్షన్లు

- ఆర్డీఎస్ఎస్ మొదటి దశ పనులు వేగవంతం
- విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



మార్కాపురం (చైతన్యరథం): పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు పూర్తి ఉచితంగా, బీసీ, ఓసీ కుటుంబాలకు రాయితీతో కూడిన సోలార్ రూఫ్ టాప్ యూని ట్లను ఏర్పాటు చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మార్కాపురంలోని పెద్దయాచ వరం గ్రామంలో మంత్రి గొట్టిపాటి శనివారం పర్యటించారు. పెద్ద యాచవరం ఎస్సీ కాలనీలో పీఎం సూర్యఘర్ సోలార్ యూనిట్ల ను జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో సోలార్ ఏర్పాటు చేసుకున్న 52కుటుంబాలను ఆయన అభినందిం చారు. మార్కాపురం జిల్లాలో మొత్తం 12,342 కుటుంబాలు సోలార్ ఏర్పాటుకు తమ సమ్మతి తెలిపి నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 20లక్షల సోలర్ కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ కుటుం బాలకు మొదటి దశలో రూ.1200 కోట్ల వ్యయంతో 6 లక్షల కనెక్షన్లు ఇస్తు న్నట్లు ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా ఆర్డీఎస్ఎస్ మొదటి దశ పనులు మరింత వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. మార్కా పురం జిల్లాలో రూ.402 కోట్లు ఆర్డీఎస్ఎస్ నిధులు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు రూ.312 కోట్లు పనులు పూర్తయ్యాయన్నారు. పనులు త్వరగా పూర్తయితే రెండో దశ ఆర్డీఎస్ఎస్ పనులకు కేంద్ర నిధులు రాబట్టుకోవచ్చని తెలిపారు.

# పీఎం-రాహత్ పథకంతో క్షతగాత్రులకూ నగదురహిత వైద్యం

- రూ.1.5 లక్షల వరకూ వెసులుబాటు
- డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టులో అమలు
- గోల్డెన్ అవర్‌లో ప్రాణాలకు భరోసా
- కార్యాలయంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు
- నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఆదేశాలు
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి(చైతన్యరథం): రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులకు ఉచిత తక్షణ వైద్యం సహాయం అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన పీఎం-రాహత్ పథకాన్ని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా అమలుకు అవసరమైన చర్యలు పూర్తి కావచ్చా యని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. త్వరలోనే పూర్తిస్థాయిలో పథకం అమలులోకి వస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాద బాధితులకు 'గోల్డెన్' అవర్‌లో రూ.1.5 లక్షల వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ఉద్దేశించిన పీఎం-రాహత్ పథకాన్ని ట్రస్టు అనుబంధ గుర్తింపు పొంది ఆర్థో, పాలీట్రామా సేవలు అందుబాటులో ఉన్న 687 ప్రైవేట్, 17 ప్రభుత్వాసుపత్రుల్లో అమలు చేస్తున్నామని ప్రకటించారు. పీఎం-రాహత్ పథకం అమలు కోసం ట్రస్టు కార్యాలయంలో ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితుల ఆర్థిక పరిస్థితులు, స్థానికతతో సంబంధం లేకుండా ఎవరికైనా సరే అసుపత్రుల్లో చేరినప్పుడు తక్షణ సాయం కింద ఏడురోజుల పాటు లేదా రూ.1.5 లక్షల విలువైన వైద్యాన్ని ఉచితంగా అసుపత్రులు అందించాలని స్పష్టంచేశారు. ఇన్ పేషెంట్‌గా ఏడు రోజులు పాటు ఆసుపత్రిలో ఉండే అవకాశం ఉందని చెప్పారు. ఈ పథకం అమలులో ముఖ్యంగా 'గోల్డెన్ అవర్‌లో నగదు రహిత విధానంలో చికిత్స అందించడం వల్ల విలువైన ప్రాణాలు దక్కుతాయన్నారు. మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ అండ్ హైవేస్ మోటారు వెహికల్ యాక్ట్-162, 1988 అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై ట్రస్టు ద్వారా ఆసుపత్రుల యాజమాన్యాలు, ప్రభుత్వాసుపత్రుల సూపరింటెండెంట్లు, జిల్లా సమన్వయకర్తలు, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులకు ఆదేశాలు పంపినట్లు వివరించారు. బీమా సదుపాయం కింద క్లైమ్ చేసిన వారికి మినహా మిగిలిన వారికి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలోని పీఎఫ్ ఎంఎస్ (పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం)ద్వారా ఆర్‌బీఐ నిబంధనలకు అనుగుణంగా ఆసుపత్రులకు చెల్లింపులు జరుగుతాయి. వైద్య ఆరోగ్య శాఖతో పాటు పోలీసు, రోడ్డు రవాణా శాఖలు ఈ పథకం అమల్లో భాగ స్వాములుగా ఉన్నాయి.

### ఎలక్ట్రానిక్ డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్టు (ఈ-ధార్)

రోడ్డు ప్రమాద క్షతగాత్రులు ఆసుపత్రులకు వచ్చినప్పుడు జరిగిన ప్రమాద స్థలం, ఇతర వివరాలను ఆన్‌లైన్ (ట్రాన్సాక్షన్ మేనేజ్‌మెంటు సిస్టం-20 కింద)లో నమోదు చేసిన వెంటనే సమీప పోలీసు స్టేషన్ వారికి సమాచారం వెళుతుంది. 24 గంట ల్లోగా పోలీసులు యాక్సిడెంట్ వివరాలపై ఆసుపత్రుల వారికి నిర్ధారణ చేస్తారు. అప్పుడు క్షతగాత్రులకు అందే చికిత్స యాక్సి డెంట్ కేసుల పరిధిలోనికి వస్తుంది. ఇందుకు అనుగుణంగా చికిత్స, చెల్లింపులు, ఇతర చర్యలు ఉంటాయి. ఆన్‌లైన్ వేదికగానే ఈ ప్రక్రియ కొనసాగుతుంది.

### అసుపత్రులకు లాగిన్ సౌకర్యం

ఈ క్రమంలోనే తొలుత ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు అనుబంధ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు వారిని ఈ పథకం అమల్లో భాగ స్వాములను చేసింది. ట్రస్టు పరిధిలోని 'ట్రాన్సాక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్-2.0 (టీఎంఎస్ 2.0) కింద ఆసుపత్రుల వారికి లాగిన్ సౌకర్యాన్ని కల్పించింది. దీని ప్రకారం రోడ్డు ప్రమాద క్షతగాత్రు లకు అందించే చికిత్సకు సంబంధించిన వివరాలను టీఎంఎస్- 2.0 ద్వారా పంపించాలి.

### 6 గంటల్లోగా అనుమతులు జారీ

ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు పరిధిలో ఆసుపత్రుల వారు తమ వద్దకు క్షతగాత్రులు వచ్చిన వెంటనే ప్రస్తుత విధానంలో మాదిరి గానే లాగిన్ ద్వారా కేసుల వివరాలను ప్రీ ఆథరైజేషన్ కోసం పంపాలి. ఇది అందిన వెంటనే ఆరు గంటల్లోగా అనుమతుల జారీ జరుగుతుంది. చికిత్స పూర్తయిన అనంతరం సదరు అసుప త్రుల వారు పంపే వివరాలను ట్రస్టులోని వైద్యుల బృందం పరిశీ లించి చెల్లింపులకు ఓకే చెబుతుంది. బీమా సౌకర్యం ఉంటే సదరు బీమా కౌన్సిళ్లకు సమాచారం వెళుతుంది. ఇందుకు అనుగుణంగా ఆన్‌లైన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

### బిల్లుల చెల్లింపు 2 రకాలు

1. ప్రమాదానికి గురైన వాహనం లేదా ప్రమాదానికి కారణ మైన వాహనం బీమా పరిధిలో ఉంటే చికిత్సకు సంబంధించిన బిల్లులు అసుపత్రుల వారు పంపిన 10 రోజుల్లో సదరు బీమా కౌన్సెళ్ల ద్వారా చెల్లింపులు జరుగుతాయి. నిర్ణీత గడువు దాటినప్ప టికీ చెల్లింపులు జరగకుండా ఉన్నా, స్పందించకుండా ఉంటే సద రు ఆసుపత్రులకు ఆటోమేటిక్‌గా బీమా కౌన్సెళ్ల ద్వారా చెల్లింపులు జరుగుతాయి.

### 2. హిట్ అండ్ రన్ కేసుల్లో..

హిట్ అండ్ రన్ కేసుల్లో లేదా ప్రమాదాలకు కారణమైన వాహ నాలకు బీమా సదుపాయం లేకుండా ఉంటే ఆసుపత్రుల వారు సమర్పించిన బిల్లులకు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలోని 'పీఎఫ్ఎంఎస్' (పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టం) ఖాతా ద్వారా నిర్ణీత గడువులోగా చెల్లింపులు జరుగుతాయి. ఇందుకు అనుగుణంగా అన్ని జిల్లాల్లో 'పీఎఫ్ఎంఎస్' ఖాతాలు ప్రారంభించారు.

### వీధుల్లో జరిగే ప్రమాదాలకు సైతం...

జాతీయ, రాష్ట్ర, జిల్లా, పంచాయతీ రోడ్డు అన్న నిబంధనలు ఏమీలేదు. అన్ని రకాల రోడ్డు ప్రమాదాలూ దీని పరిధిలోనికి వస్తా యి. ట్రస్టు పరిధిలో లేని అసుపత్రులు సైతం పీఎం-రహత్ పథకం కింద చికిత్స అందిస్తే చెల్లింపులు జరుగుతాయి. రోడ్డు ప్రమాద బాధితులకు అసుపత్రికి తీసుకువచ్చిన వెంటనే వైద్య సేవలు ప్రారంభించాల్సి ఉంటుంది. ఒకవేళ సదరు ఆసుపత్రుల్లో చికిత్సకు తగ్గ సౌకర్యాలు లేకుంటే అక్కడి వారు రవాణా సౌకర్యాలు కల్పించాలి. బాధితుడు డిశ్చార్జి అయిన తర్వాత వైద్య సేవలు అందించిన ఆసుపత్రికి అందుకు సంబంధించిన బిల్లును ప్యాకేజీకి అనుగుణంగా పోర్టల్లో వివరాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

# సామాజిక సమానత్వానికి స్ఫూర్తిప్రదాత పూలే

- సమసమాజ స్థాపనే ఆయన ఆశయం
- బీసీల అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ టీడీపీ
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



మంగళగిరి (చైతన్యరథం): సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ షరీఫ్, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు... పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ... 'వెనుకబడిన వర్గాలకు, పేదలకు, ధనికులకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండకూడదని ఆనాడే చాటిచెప్పిన గొప్ప మహానుభావుడు డాక్టర్ జ్యోతిరావు పూలే. ఆయన 199వ జయంతిని మన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుపుకోవడం చాలా సంతోషదాయకం. 'ఆయన పుట్టుకను, జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేసి సార్థకం చేసుకున్నారు. ఆనాడు సమాజంలో అంటరానితనం కోరలు చాచి ఉన్న సమయంలో, ధనిక-పేద వర్గాల మధ్య వ్యత్యాసం విపరీతంగా పెరిగిపోతున్న తరుణంలో పూలే ఒక ఆశాజ్యోతిలా ఉద్భవించారు. కొన్ని వర్గాలు మాత్రమే చదువుకోవాలి, కొన్ని వర్గాలే సంస్కృతం మాట్లాడాలి, మేధస్సు అనేది కొందరికే పరిమితం అని భావించే రోజుల్లో ఆయన విప్లవాత్మక మార్పులు తెచ్చారు. పూలే కేవలం వెనుకబడిన వర్గాల కోసమే కాదు, మహిళా అభ్యున్నతికి కూడా విశేషంగా కృషి చేశారు. చదువు అందరి హక్కు అని నమ్మిన ఆయన, బలహీనవర్గాలు, పేదల పక్షాన నిలబడి పోరాడారు. అన్ని వర్గాలు సమానమే అని, కులమతాలకు అతీతంగా మానవత్వం గొప్పదని నిరూపించారు' అన్నారు.

ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ... 'వెనుకబడిన వర్గాల గౌరవం కోసం, వారి విద్య, ఉపాధి అవకాశాల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే పడిన తపన అజరామరం. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన భాగస్వామ్యం ఉండాలన్న ఆయన ఆశయాల బాటలోనే తెలుగుదేశం పార్టీ నడుస్తోంది. పూలే కలలుగన్న సామాజిక న్యాయాన్ని నిజం చేస్తున్న పార్టీ టీడీపీ. నాడు నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించినప్పుడు స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు ఉండేవి కావు. మొట్టమొదటిసారిగా బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించి, వారిని రాజకీయంగా చట్టసభలకు పంపిన ఘనత ఎన్టీఆర్‌దే. బీసీల విద్య కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేసి, పేద వర్గాలకు చదువును చేరువ చేశారు.

ఎన్టీఆర్ వేసిన పునాదిపై నేడు నారా చంద్రబాబు నాయుడు బీసీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీల ఆర్థిక వికాసం కోసం, ఉపాధి, ఉద్యోగావకాశాల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. బీసీల పార్టీ అంటే టీడీపీ... టీడీపీ అంటే బీసీల పార్టీ అనే నమ్మకాన్ని ప్రజల్లో బలపరిచారు. భవిష్యత్తులో కూడా పూలే ఆశయాలకు అనుగుణంగా బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా మా పార్టీ నిరంతరం కృషి చేస్తుంది. అణగారినవర్గాల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయం' అన్నారు.

మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మాట్లాడుతూ... 'ఆనాడు సమాజంలో అణగారిన వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించాలని జ్యోతిరావు పూలే ఏ ఉద్దేశ్యంతోనైతే పోరాడారో, నేడు టీడీపీ కూడా అదే లక్ష్యంతో పనిచేస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి నేటి వరకు వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు తెచ్చిన ఘనత మన పార్టీదే. నాడు నందమూరి తారకరామారావు వేసిన పునాదిని, నేడు నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ మరింత బలోపేతం చేస్తున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను సమానంగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పార్టీ నాయకత్వం కృషి చేస్తోంది. పూలే ఆశయాలకు అనుగుణంగానే టీడీపీలో ఎంతో మంది బీసీలు గొప్ప నాయకులుగా ఎదిగారు. భవిష్యత్తులో కూడా అణగారినవర్గాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ కట్టుబడి ఉంటుంది. పార్టీ అభివృద్ధిలోను, బలహీనవర్గాల సంక్షేమంలోను మేమందరం వెన్నంటే ఉండి తోడ్పాటు అందిస్తాం' అన్నారు.

మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ... '1827లో పూలే జన్మించిన నాటి సామాజిక పరిస్థితులను గమనిస్తే ఆయన ఎంతటి కఠిన పరిస్థితుల్లో పోరాడారో అర్థమవుతుంది. కుల వివక్షను రూపుమాపి సమసమాజ స్థాపన కోసం ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. అందుకే ఆయన్ను 'బీసీల జాతిపిత'గా గౌరవించుకుంటున్నాం. పూలే ఆయన సతీమణి సావిత్రిబాయితో కలిసి మహిళల జీవితాల్లో వెలుగులు నింపారు. వారికి విద్యావకాశాలు కల్పించిన ఘనత వారిద్దరిదే. 1873లో 'సత్యశోధక్ సమాజ్' స్థాపించి, సామాజిక సమానత్వం కోసం ఆయన పడిన తపన నేటికీ మనం దరికీ మార్గదర్శకం. తెలుగుదేశం ఎప్పుడూ బీసీల పక్షపాతి. నాడు నందమూరి తారకరామారావు బీసీలకు ఉన్నత స్థానాన్ని, రాజకీయ భవిష్యత్తును కల్పిస్తే.. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించి 34 శాతం రిజర్వేషన్లను కాపాడటానికి నిరంతరం శ్రమిస్తున్న ఏకైక పార్టీ టీడీపీ. బీసీల సాధికారత కోసం నారా లోకేష్ 56 సాధికార సమితులు ఏర్పాటు చేశారు. ప్రతి కులానికీ ఒక కన్వీనర్‌ను నియమించి, రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు ప్రాధాన్యత పెంచడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయం. బీసీల పార్టీగా చెప్పుకోవడానికి మనందరం గర్వపడుతున్నాం' అన్నారు. కార్యక్రమంలో ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుకుంట్ల కోటేశ్వరరావు, మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, శ్రీశైలం ఆలయ బోర్డు మెంబర్ ఏవీ రమణ, మీడియా కో- ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, నేతలు గొట్టిపాటి రామకృష్ణ, బొద్దులూరి వెంకటేశ్వరరావు, బండారు వంశీకృష్ణ, కొడూరు అఖిల్, పత్తర్ల రమేశ్, వందనాదేవి, వల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతీరావు పూలే

## రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



రంపచోడవరం (చైతన్యరథం): అణగారిన వర్గాల కోసం స్త్రీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు సౌజన్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తొలుత జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సారిగా 1848లో బాలికల కోసం పాఠశాల ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆ విద్యాలయంలో జ్యోతిరావు పూలే భార్య సావిత్రి భాయి పూలే బాలికలకు విద్యాబోధన అందించారని తెలిపారు. అలాగే అప్పటి సమాజంలో నిమ్న జాతుల ఎదుర్కొంటున్న కులవివక్ష, అంటరానితనం తదితర సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారుడు పూలే అని కొనియాడారు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారన్నారు. ఆశ్రమాలను నెలకొల్పి ప్రజల్లో చైతన్యం తీసుకురావటానికి కృషి చేశారని కొనియాడారు. కుల వ్యవస్థలోని అణచివేతను వివరిస్తూ గులాంగిరి అనే గ్రంథాన్ని రచించినట్లు పేర్కొన్నారు. అనేక రకాల గ్రంథాలు రచించినట్లు పేర్కొన్నారు.

### గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడికి పరామర్శ

కార్యకర్తల కష్టాల్లో ,ఆపదలో నేను ముందుంటానని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజఒమ్మంగి తెదేపా గ్రామ కమిటి ఉపాధ్యక్షులు టేకు నూకరాజు ఇటీవల ప్రమాదంలో కాలుకు దెబ్బతగిలింది. దీనితో విశ్రాంతిలో ఉన్న ఆయన్ని శనివారం పరామర్శించారు. పమాద ఘటనపై వివరాలు అడిగి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా తన దృష్టిలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ాా××జ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, లోతా లక్ష్మణరావు, రాజవొమ్మంగి సొసైటీ అధ్యక్షుడు ముప్పన కేశవ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు జెట్టి మధు, నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, ముప్పన మోహన్, పెదిరెడ్ల సత్యనారాయణ, ప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మహాత్మ జ్యోతిరావ్ పూలే 200 వ జయంతి సందర్భంగా విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులతో కలసిపూలమాలలు వేసి నివాళులు అర్పించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఇంచార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

# మహోన్నతుడు మహాత్మా పూలే

విజయనగరం (చైతన్యరథం): భారత సామాజిక విప్లవోద్యమ పిత మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతిని పురస్కరించుకొని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం మండలం, జె ఆర్ పురం హెడ్ క్వార్టర్ లో నాయకులు, కార్యకర్తలు, సంఘసంస్కర్తలు, సంఘ నాయకులు, ప్రజలతో కలిసి రామతీర్థాలు జంక్షన్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే విద్య ఆధారిత సాధికారతకు స్ఫూర్తినిచ్చారని పేర్కొన్నారు. సామాజిక హోదాతో సంబంధం లేకుండా విద్య అనేది ప్రతి ఒక్కరి జన్మ హక్కు అని, విద్య అనేది ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలని జ్యోతిరావు పూలే జయంతి మనకు గుర్తు చేస్తుందని అన్నారు. ఆ లక్ష్యాన్ని సాధించడానికి తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు. సామాజిక పురోభివృద్ధికి ఆర్థిక సాధికారతకు విద్య అత్యంత శక్తివంతమైన మార్గమని తెలుగుదేశం పార్టీ విశ్వసిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్య రంగంలో అనేక సంస్కరణలు చేపట్టి విద్య అనేది అందరికీ అందుబాటులో ఉండేటట్లు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రణస్థలం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక శ్యామ్ గారు, వఞ. వీజూజూ ఒ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డిజిఎం ఆనందరావు, రజిక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము, ఎంపీటీసీ ముల్లు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బడుగు జీవుల ఆశాజ్యోతి పూలే: గంటా



అనకాపల్లి (చైతన్యరథం): బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే ద్వి శతాబ్ది సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పెరంటలపాలెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేడి దేశానికి ఆయన అందించిన సేవలను మననం చేసుకున్నారు. అణగారిన వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా జీవితాన్ని అంకితం చేసిన సంఘ సంస్కర్తగా పూలేను అభివర్ణించారు. బాలికల కోసం ప్రత్యేక పాఠశాలను ప్రారంభించి మహిళా వికాసానికి పాటుపడిన పూలే అంతరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేశారన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి యు.రమణమూర్తి, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, గొంతిన చిరంజీవి, కలిగట్ల సింహాద్రి, బి.గంగయ్య పాల్గొన్నారు.

# అమరావతి అభివృద్ధితో జగన్‌కు భయం : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): తమ సమస్యల్ని ప్రభుత్వం సకాలంలో పరిష్కరిస్తుండటంతో ప్రజలకు పనిచేసే ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతోందని, కూటమిప్రభుత్వ పనితీరు పట్ల ప్రజానీకం సంతోషంగా ఉందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజలతో మాట్లాడి, వారు అందించిన వినతులు స్వీకరించిన అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. అమరావతి అభివృద్ధితో తమ రాజకీయ జీవితాలకు ప్రజలు శాశ్వతంగా సమాధి కడతారన్న భయంతోనే జగన్, వైసీపీనేతలు రాజధాని నిర్మాణంపై దుష్ప్రచారానికి తెగబడ్డారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. చదరపు అడుగు నిర్మాణ వ్యయం ఎక్కువగా ఉందన్న వైసీపీ ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన కొట్టిపారేశారు. ప్రభుత్వం ఏవిధంగా నిర్మాణ వ్యయాన్ని ఖరారు చేసిందనే ఆలోచన లేకుండా, కేవలం ప్రజల్ని రెచ్చగొట్టాలన్న దురుద్దేశంతోనే వైసీపీనేతలు పసలేని విమర్శలు చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్నన్నాళ్లు అమరావతి, పోలవరాన్ని గాలికి వదిలేసిన వారు.. నేడు ఏ ముఖం పెట్టుకొని విమర్శలు చేస్తున్నారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. 2014-19 మధ్య చంద్రబాబు ప్రజల జీవనాడి అయిన పోలవరాన్ని 72 శాతం వరకు పూర్తిచేస్తే, జగన్ ఐదేళ్లలో కేవలం 2శాతం పనులు మాత్రమే చేయించాడని ప్రత్తిపాటి ఆక్షేపించారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి ఎట్టి పరిస్థితుల్లో పోలవరం పూర్తిచేయాలన్న పట్టుదలతో చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి మిగిలే రాజధాని భూములపై వచ్చే ఆదాయంతోనే అమరావతిని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా స్పష్టంగా చెప్పినా ...వైసీపీ మతిలేని ఆరోపణలు చేస్తోందన్నారు. దేశ ఆర్థిక రాజధాని అయిన ముంబైలో, నవీ ముంబై నిర్మాణంలోనూ ఇదే విధానాన్ని అక్కడి పాలకులు అనుసరిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు ఆలోచనలు, ఆచరణ విధానాలే కాకుండా, ఆయన అందిస్తున్న సంక్షేమ పథకాల్ని దేశమంతా అనుసరిస్తుంటే. జగన్ విమర్శించడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు తమ రాష్ట్రాల్లో అమలు చేసేందుకు ఆరాటపడుతుంటే, వైసీపీ నేతలు, జగన్ మాత్రం కావాలనే రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరిస్తున్నాయన్నారు. వాస్తవాలు చెప్పినందుకే ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై వైసీపీనేతలు దాడులకు ప్రయత్నించారని ప్రత్తిపాటి చెప్పారు. తమ తప్పుల్ని ఎత్తిచూపినందుకు, తమలోని అజ్ఞానాన్ని ప్రజలకు బహిర్గతం చేసినందుకే ఏబీఎన్ ఎండీ రాధాకృష్ణపై వైసీపీ నేతలు వీరంగం వేస్తున్నారన్నారు. తప్పుడు ప్రచారం.. అవాస్తవాల వ్యాప్తితోనే తన పార్టీని బతికించుకోవాలన్న దురాలోచనలో జగన్ ఉన్నాడన్నారు. రాష్ట్రంలో ప్రశాంతత లేకుండా చేసి, అభివృద్ధిని అడ్డుకొని, తాను సంతోషంగా ఉండాలన్నదే జగన్ లక్ష్యంగా కనిపిస్తోందన్నారు. ప్రజలపై, ప్రభుత్వంపై, వ్యవస్థలపై, పత్రికా సంస్థలపై దాడులు చేసే ప్రతిపక్షం, రాజకీయ నాయకులు రాష్ట్రంలో ఉండటం నిజంగా ప్రజల దురదృష్టం..రాష్ట్రానికి అరిష్టమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. ఇవన్నీ గమనించి ప్రజలు, ఇప్పటికైనా కళ్లు తెరవాలని, అలాంటి నాయకుల్ని, పార్టీలను శాశ్వతంగా రాష్ట్రంలో లేకుండా చేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ప్రజలు అందించిన వినతిపై స్పందించిన ప్రత్తిపాటి.. చిలకలూరిపేట పట్టణ నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు పెంచేలా చూడాలని, శ్రీశైలంలోని కాకతీయ కమ్మ సత్రం నూతన అధ్యక్షులుగా నియమితులైన నాగభైరు బ్రహ్మం ప్రత్తిపాటికి విజ్ఞప్తికి చేశారు. ఆయన విజ్ఞప్తిపై స్పందించిన ఎమ్మెల్యే, స్థానిక డిపో మేనేజర్ తో మాట్లాడి, శ్రీశైలం సహా, అన్ని ప్రముఖ పుణ్యక్షేత్రాలకు డిపో నుంచి బస్సులు నడిచేలా చూడాలన్నారు. విజయవాడ, గుంటూరు డిపోలతో సంప్రదించి, మరిన్ని సర్వీసులు చిలకలూరిపేట మీదుగా వెళ్లేలా, వాటి వివరాలు ప్రయాణికులకు తెలిసేలా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీసీ నాయకులు తుపాకాల అప్పారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బేరింగ్ మౌలాలి, పట్టణ సిఐ రమేష్, కరెంట్ డిఇ అశోక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా పూలే జీవితం అందరికీ ఆదర్శం

**మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మెల్సీ రాజశేఖర్ తదితరులు**



కాకినాడ (చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి పురస్కరించుకొని పూల చిత్రపటానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు ఎమ్మెల్సీ రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా, రూరల్ కోకో ఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని, కుల వివక్షను రూపుమాపడానికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. సమాజంలో మార్పు రావాలంటే విద్యే ప్రధాన ఆయుధమని పూలే నమ్మేవారని, ముఖ్యంగా మహిళలు చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్న మాటలను గుర్తుచేశారు. బాల్య వివాహాలను అరికట్టడం, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించడం ఆ కాలంలో వితంతువులకు చేసే గుండు (శిరోముండనం) వంటి అమానుష ఆచారాలకు వ్యతిరేకంగా ఆయన పోరాడారని వెల్లడించారు. పూలే తన భార్య సావిత్రిబాయికి చదువు నేర్పించి, ఆమెను దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని, వారిద్దరూ తమ జీవితాలను సమాజ సేవకే అంకితం చేశారని పేర్కొన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేశారని, ఆ తర్వాత నారా చంద్రబాబు నాయుడు అదే బాటలో నడుస్తూ అనేక కార్పొరేషన్లను ఏర్పాటు చేశారని వివరించారు. సబ్సిడీలు మహిళా హాస్టళ్లను నిర్మించారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీట్ కాకినాడ టోన్ పార్టీ అధ్యక్షులు మల్లిపూడి వీరు , తుమ్మల రమేష్, పంతాడి రాజు వమ్మి బాలాజీ, మెంటారావు, చప్పిడి వెంకటేశ్వరరావు, నూరుకుర్తి వెంకటేశ్వరరావు తాజుద్దీన్, అంబటి చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా పూలే బాటలోనే ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు పాలన

**తాళ్లూరులో నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్**



గండేపల్లి (చైతన్యరథం): దేశం గర్వించదగ్గ సంఘ సంస్కర్తల్లో మహాత్మా జ్యోతిరావు పూలే ముందు వరుసలో ఉంటారని, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే నూతన విగ్రహాన్ని నవీన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విగ్రహ దాత డివీబి సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే జ్యోతిరావు పూలే అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు చివరి వరకూ రాజీలేని పోరాటం చేసిన మహనీయుడుస్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించారన్నారు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన సతీమణి సావిత్రిబాయి పూలేను పాఠశాలకు పంపారన్నారు. తొలి బాలికల పాఠశాలను స్థాపించిన విద్యావేత్త జ్యోతిరావు వితంతు పునర్వివాహాల గురించి పూలే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారన్నారు. వితంతు మహిళల అనాథ శిశువుల కోసం సేవా సదనం ప్రారంభించారన్నారు. భర్త అడుగు జాడల్లోనే సావిత్రిబాయి పూలే నడిచారన్నారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి, జ్యోతిరావు పూలే స్ఫూర్తితోనే అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. ఆ బాటలోనే సీఎం చంద్రబాబు తన పాలన సాగిస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించారన్నారు. ఎన్టీఆర్ మాదిరిగానే సీఎం చంద్రబాబు కూడా బీసీలకు పెద్దపీట వేస్తున్నారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, బీసీ నేతలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మైలవరం ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**పరిస్థితులను ఆరా తీసిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**



మైలవరం (చైతన్యరథం): స్థానిక ప్రభుత్వాసుపత్రిని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. సాయంత్రం 4 గంటలకు ఆసుపత్రిలోకి వెళ్ళిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు రోగులను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై తీశారు. ఆసుపత్రిలో సంతృప్తికరంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు రోగులు తెలిపారు. సర్జికల్ వార్డును, జనరల్ వార్డును, ప్రసూతి వార్డును పరిశీలించారు. తొలుత ఆసుపత్రి రిజిస్టర్లను పరిశీలించారు. ఓ ఇద్దరు వైద్య సిబ్బంది ఆసుపత్రి సూపరిండెంట్ అనుమతితో బయటికి వెళ్లినట్లు గుర్తించారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్, వైద్య సిబ్బందితో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సమావేశం అయ్యారు. వైద్యసేవలపై రోగులు సంతృప్తి వ్యక్తం చేయడంతో వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. వైద్యో నారాయణో హరి అన్నారని, రోగుల ప్రాణాలు రక్షిస్తున్న వైద్యులు అందిస్తున్న సేవ దేశ సేవతో సమానం అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా ఉంది పేదలు వస్తుంటారని వారికి ఇక్కడ అంకిత భావంతో సేవలు అందిస్తున్న వైద్యులను అభినందించారు. ఆసుపత్రిలో ఇటీవల జనరేటర్ సౌకర్యం కల్పించారని, ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. దీనికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి ప్రతిపాదనలు పంపి, ఓటి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఆసుపత్రిలో సాధారణ అవసరాలు గుర్తించి, ఇతరత్రా ఏర్పాట్లను దాతలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేయిస్తామన్నారు.



# అణగారిన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా పూలే

**ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ**

గుంటూరు (చైతన్యరథం): మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా గుంటూరు హిందూ కాలేజ్ సెంటర్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకున్నారు. బీసీలకు విద్యా అవకాశాలు కల్పించడం ద్వారా వారికి స్వాభిమానాన్ని కలిగించి, సమానత్వం వైపు నడిపించిన తొలి సామాజిక సంస్కర్తల్లో ఆయన ఒకరని పేర్కొన్నారు. ఆ కాలంలోనే కుల వివక్ష, అజ్ఞానం, అన్యాయాలపై పోరాడుతూ, విద్య ద్వారానే సమాజం మారుతుందనే గొప్ప సందేశాన్ని ఇచ్చారని చెప్పారు. ముఖ్యంగా మహిళా విద్యకు ప్రాధాన్యం ఇచ్చి, సమాజంలో మార్పునకు నాంది పలికిన వ్యక్తిగా పూలే నిలిచారని కొనియాడారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని, సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని మన్నవ మోహనకృష్ణ పిలుపునిచ్చారు.

# ఇరాన్ మహిళలకు ఆర్థిక సహాయం

**ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ వెల్లడి**

నెల్లూరు (చైతన్యరథం): యుద్ధాల వల్ల తమ దేశంతో కమ్యూనికేషన్ లేకుండా పోయి ఏపీలోని వైజాగ్‌లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇద్దరు ఇరాన్ మహిళలకు ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ వక్ఫ్ బోర్డు తరపున వారికి 1.50 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి సమస్యలు తెలుసుకున్న అబ్దుల్ అజీజ్ వైజాగ్‌లోని జిల్లా ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్ కార్యాలయానికి పిలిపించి, వారితో నెల్లూరు నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి వైజాగ్ లోని రెండు వక్ఫ్ సంస్థల నుంచి ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు తరపున ఇన్స్పెక్టర్ వక్ఫ్ సంస్థల మేనేజింగ్ కమిటీ చేతుల మీదుగా వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ, యుద్ధాల వల్ల ఏపీ లోని వైజాగ్ లో ఉండే ఇద్దరు ఇరాన్ మహిళలకు వారి దేశంతో కమ్యూనికేషన్ కట్ అయిందని తెలిపారు. దానివల్ల వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారు ప్రభుత్వాన్ని ఆశ్రయించగా జిల్లా కలెక్టర్ వారికి పెద్ద మనసుతో ఆర్థిక సహాయం అందజేశారని తెలిపారు. వక్ఫ్ బోర్డు నిధులను పేదవారి సంక్షేమానికి ఉపయోగించాలని, వైజాగ్ లోని రెండు వక్ఫ్ సంస్థల ద్వారా ఇరాన్ మహిళలకు 1.50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. కుల మతాలు పక్కన పెడితే భారత్ కు ఇరాన్ కు అనాదికాలం నుంచి స్నేహం ఉందని గుర్తు చేశారు.

# పన్నులు వసూళ్ళలో తాడిగడప రాష్ట్రంలోనే టాప్

పెనమలూరు (చైతన్యరథం): తాడిగడప మున్సిపాలిటీ, పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పన్నులు వసూలు వేగవంతంగా నిర్వహించి, తాడిగడప మున్సిపాలిటీ రాష్ట్రంలో మొదటి స్థానం సాధించినందుకు సిబ్బందిని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అభినందించారు, ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటున్న ప్రజలు సకాలంలో ఆస్తి పన్ను కట్టి రాష్ట్రంలోనే తాడిగడప మున్సిపాలిటీ మొదటి స్థానంలో నిలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. 2025–26 సంవత్సరానికి ఆస్తి పన్ను పై కట్టే వడ్డీ పై రాయితీని ఈనెల చివరి తేదీ వరకు పొడిగించారు, ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీకి ఉన్న ఐదు కోట్ల ఆస్తి పన్ను బకాయిలను వెంటనే కట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు, 2026,27 సంవత్సరానికి సంబంధించిన పనులు ఈనెల ఐదో తేదీ నుంచి కట్టి 5శాతం రాయితీని పొందాలన్నారు.



జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# ఘనంగా మహాత్మా పూలే జయంతి వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే సౌమ్య, కేడీసీసీబీ చైర్మన్ రఘురామ్



నందిగామ (చైతన్యరథం): చందర్లపాడు మండలం, కొడవటికల్లు గ్రామంలో శనివారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించారు. కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (కేడీసీసీ) చైర్మన్ నెట్టెం రఘురాం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా వ్యాప్తి, మహిళా సాధికారత, దళితులు-బీడీల సంక్షేమం కోసం చేసిన అమర సేవలను స్మరించుకున్నారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే మహిళలకు విద్యా హక్కు కోసం చేసిన పోరాటం ఈనాటి మహిళా సాధికారతకు పునాది అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పేదలు, దళితులు, మహిళల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, ఆ దిశగా మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మహనీయుడు జ్యోతీరావు పూలే

### నివాళులర్పించిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): స్థానిక సింగ్ నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హాజరై, ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ దేశంలోని బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో: టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, సెంట్రల్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఇప్పిలి రామ్మోహన్ రావు, సింగం వెంకన్న, పిరియా.సోమేశ్వరరావు.నాగరాజు, బంగారు నాయుడు, మరక శ్రీనివాసరావు, లబ్బా వైకుంఠం, బెజవాడ తిరుపతి, కొడాలి.వంశీ, డోల. జనార్ధన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గన్నవరంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం (చైతన్యరథం): సమాజంలో సమానత్వం, విద్యా, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొనియాడారు. శనివారం గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు శతాబ్దాల క్రితమే పూలే సమానత్వం, విద్య కోసం పోరాడారని, ఆయన ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని అన్నారు. పూలే చూపిన దారిలోనే సాగుతూ, స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాతే రాష్ట్రంలో బీసీలకు నిజమైన రాజ్యాధికారం లభించిందని పేర్కొన్నారు. మండల వ్యవస్థను ప్రవేశపెట్టి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని వివరించారు. అంతకుముందు ఉన్న రాజరిక, వంశపారంపర్య రాజకీయాలకు ముగింపు పలికి, సాధారణ ప్రజలు కూడా మంత్రుల స్థాయికి ఎదగగలిగే పరిస్థితులు



ఏర్పరిచిన నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితోనే బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, కూటమి నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు, మోదుగుమూడి సత్యనారాయణ, జొన్నలగడ్డ సుధాకర్, కంభంపాటి లక్ష్మి నరసమ్మ, బోడపాటి రవి, మల్లారెడ్డి కిషోర్, జాస్తి శ్రీధర్, తుల్లిమిల్లి ఝాన్సీ, పాలడుగు వెంకట వరప్రసాద్, జాస్తి మురళి, కానూరు శేషు మాధవి, చిమట రవి వర్మ , అన్నే హరి కృష్ణ , మండాది రవీంద్ర, బుస్సే నాగ ప్రసాద్, కొసరాజు సాయిరాం, వలివేటి కిషోర్, మద్దినేని వెంకటేశ్వరరావు, తిరువీధి నరేష్, బుస్సే సరిత, జాస్తి రేణుక, అన్నే ధనలక్ష్మి, కాగితాల నాగరాజు, మణిమాల వెంకట అప్పారావు పాల్గొన్నారు.

## విజయవాడ తూర్పున ఘనంగా పూలే జయంతి వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ (చైతన్యరథం): జ్యోతిరావు పూలే ఆశయాలు, ఆయన సూచించిన సంస్కరణలతో మెరుగైన సమాజాన్ని నిర్మించుకోవచ్చునని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఆయనతోపాటుగా ఆయన భార్య సావిత్రిబాయి పూలే కూడా సమాజంలో మూఢ నమ్మకాలను పారదోలడానికి విద్యను ప్రోత్సహించడానికి, మహిళాభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితమే సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను రూపుమాపడానికి, చదువు చెప్పడానికి జ్యోతిరావు పూలే తనవంతు కృషి చేశారని కొనియాడారు. మూఢ నమ్మకాలను పారదోలడానికి, మహిళలకు చదువు చెప్పడానికి ఆయనతో పాటుగా ఆయన సతీమణి సావిత్రిబాయికూడా కలిసి విద్య ప్రాధాన్యత వివరిస్తూ వారే చదువు చెప్పారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా విద్య లేకపోతే ఉపయోగం ఉండదని ముందుగానే జ్యోతిరావు పూలే గ్రహించి ప్రతి ఒక్కరూ చదువుకోవాలని పాఠశాలలు స్థాపించి చదువు చెప్పారన్నారు. పడాల గంగాధర్ ముమ్మనేని ప్రసాద్, వేముల దుర్గారావు, మేదరమెట్ల నారాయణ, మాదల రాజ్యలక్ష్మి, చలసాని రమణ, సింగంశెట్టి రమేష్, తాడి బాబూరావు, రేపాకుల శ్రీనివాస్, బెజవాడ నజీర్, మునికృష్ణ, గోగుల ఏసు, గల్లా రవి, కట్టెంపూడి శేషుబాబు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబుకు హజ్ యాత్ర వీడ్కోలు ఆహ్వానం

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమైన భేటీ జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషా మర్యాదపూర్వకంగా కలిశారు. హజ్ యాత్రికుల వీడ్కోలు కార్యక్రమానికి ఆహ్వానం పలికారు. ఈ నెల 18, 19వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ నుండి యాత్రికులు మక్కాకు బయలుదేరనున్నారని వివరించారు. గన్నవరం విమానాశ్రయం నుండి యాత్రికులకు వీడ్కోలు పలికేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రావాలని హసన్ బాషా కోరారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### సూర్యఘర్ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



జగ్గయ్యపేట (చైతన్యరథం): నియోజకవర్గం, షేర్ మొహమ్మద్ పేటలో పీఎం సూర్యఘర్ ప్రచారథాన్ని ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ ప్రారంభించారు. సూర్యాంధ్ర ప్రగతి రథాల ద్వారా ప్రజల్లో సౌరశక్తి వినియోగంపై అవగాహన పెంపొందిస్తూ ప్రతి ఇంటిలో సూర్యఘర్ వెలుగులు నింపేందుకు ఈ కార్యక్రమం చేపట్టారని ఎమ్మెల్యే చెప్పారు. నేషనల్ సోలార్ ఎనర్జీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నెడ్‌క్యాప్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా పీఎం సూర్యఘర్ యూఎల్ఏ మోడ్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఐదు ఇళ్లలో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ సౌర విద్యుత్ పథకం ద్వారా ప్రజలకు ప్రతి నెలా సగటున రూ.1800 నుండి రూ.2000 వరకు ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు. ఆర్సీసీ పైకప్పు ఉన్న ఇళ్లకు ప్రభుత్వం సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి, దాదాపు 35 సంవత్సరాల పాటు ప్రయోజనం కల్పిస్తుందని తెలిపారు. ఒకసారి పెట్టుబడి పెట్టిన తరువాత మూడు సంవత్సరాల్లోనే ఖర్చు తిరిగి వస్తుందని, ఆ తరువాత దీర్ఘకాలం విద్యుత్ బిల్లుల భారం ఉండదని వివరించారు. గత ప్రభుత్వంలో ట్రూ-అప్ చార్జీల రూపంలో వినియోగదారులపై అదనపు భారం మోపారని, ప్రస్తుత ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రజలకు ఉపశమనం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఇళ్ల యాజమాన్య సమస్యల వల్ల పథకం అందని వారు వెంటనే పేర్ల మార్పిడి చేసుకోవాలని సూచించారు. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం సబ్సిడీతో పూర్తిగా ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డీఈ రవిచంద్ర, నెడ్‌క్యాప్ డెవలప్మెంట్ ఆఫీసర్ షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ అధ్యక్షతన మహాత్మా జ్యోతిరావు పూలె 200వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా టిడిపి అధ్యక్ష్‌అపిల్లి మాణిక్యరావు, ఎపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్, గుంటూరు కార్పొరేషన్ మాజీ మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు జ్యోతిరావు పూలె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# స్ఫూర్తిదాయకం...మహాత్మా పూలే జీవితం: సోమిరెడ్డి



సర్వేపల్లి (చైతన్యరథం): మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిసామాజిక న్యాయం కోసం, సమ సమాజం కోసం ఉద్యమాలు చేసిన మహానుభావులు జ్యోతిరావు పూలే పేద కుటుంబంలో పుట్టినప్పటికీ ఒక లక్ష్యంతో ముందుకు సాగి అనుకున్నది సాధించారు అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు అలుపెరగని పోరాటం చేశారు మహాత్మ జ్యోతిరావు పూలే మనందరికీ ఆదర్శప్రాయులు పేదలందరూ ఆయన స్ఫూర్తితో జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలి దేశంలోని ప్రజలందరికీ ఒకే రాజ్యాంగం అమలులో ఉంది...కానీ కొందరు భూస్వాముల కబంధ హస్తాల్లో సామాన్యులు నలిగిపోతున్నారుసర్వేపల్లి నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో పేదలకు చెందాల్సిన భూములను ఇన్ కం ట్యాక్స్ కట్టే వారికి కట్టబెట్టారు అన్యాయానికి గురవుతున్నప్పుడు ఎదురుతిరగండి...స్వతంత్రంగా నిలబడి హక్కుల కోసం పోరాడాలి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, పీఎల్ రావు, సత్యం గుప్తా, పముజుల ప్రదీప్, దోర్నాల హరిబాబు, వరికుంట్ల సురేష్ బాబు, రసూల్ తదితరులు పాల్గొన్నారు.



మార్కాపురం పెద్ద యాచవరంలోఫ్రావీ సూర్య ఘర్ పథకం కింద ఎస్సీఎస్టీ కాలనీల సోలీకరణ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత గారు ఇతర అధికారులు, నాయకులతో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

# మహాత్మా పూలేకు భారతరత్న ఇవ్వాలి

## రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు ఆకాంక్ష

నెల్లూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం, నెల్లూరులో జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలకు రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు బూదాటి రాధయ్య, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జెన్ని రవణయ్య, మాజీ జడ్పీ ఛైర్మెన్ చెంచల బాబు యాదవ్, ముదిరాజ్ సాధికార సమితి కన్వీనర్ పీఎల్ రావు, నెల్లూరు నగర అధ్యక్షులు మామిడాల మధు తదితరులతో కలిసి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన సేవలను గుర్తు తెచ్చుకున్నారు. బీద మస్తాన్ రావు మాట్లాడుతూ సమాజంలోని పీడిత, బలహీన, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. సమాజంలో కులవివక్షతను పారద్రోలి సమసమాజ స్థాపనకు కృషి చేశారున్నారు. అంటరానితనం, మూఢాచారాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. మహిళలు, వితంతువులకు విద్య, వైద్యం అందుబాటులో ఉండాలని, వారికి సమాన హక్కులు కావాలని పోరాడిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అన్నారు.



పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని బీసీల కోసం సబ్ ప్లాన్ ప్రవేశపెట్టామన్నారు. బీసీల కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశామన్నారు. 43 సంవత్సరాల క్రితం ఎన్టీ రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించారు.పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు నారా చంద్రబాబు , లోకేష్ శ్రమిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఊరందూరు సురేంద్రబాబు, సాబీర్ ఖాన్, భూలోకం విజయకుమార్, దర్శి హరికృష్ణ, అమ్ములా, వెంకటేశ్వరరావు, షేక్ రసూల్, బీవీ లక్ష్మి, తాళ్ల స్వామి, తనూజ, కళ్యాణి, బ్రహ్మం గుప్తా, నన్నే సాహెబ్, ప్రదీప్, ఖజానా బ్రహ్మయ్య, అంకయ్య, ఉయ్యాల మస్తానయ్య, దోర్నాల హరిబాబు, ఖాదర్ బాషా, ఉప్పు భాస్కర్, భరత్, రాజా, ఆశం సురేష్, డా సిరాజ్, సుబ్రహ్మణ్యం, శేషు, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా పూలే జయంతి వేడుకలు

### పాల్గొన్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల




వింజమూరు (చైతన్యరథం): మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని, మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యా వికాసానికి మహాత్మా పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా విద్యకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత, సమాన హక్కుల కోసం చేసిన పోరాటం నేటికీ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి భారత సమాజానికి ఒక వెలుగుదారి చూపిందని కొనియాడారు.అదేవిధంగా, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. కులమత భేదాలు లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా తీసుకుని, ప్రతి వర్గానికీ న్యాయం జరిగేలా తన వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, 8 మండలాల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా పూలే అడుగు జాడల్లో కూటమి ప్రభుత్వం

### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): స్థానిక మాగుంట లే అవుట్ లోని ఆమె కార్యాలయంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మహాత్మా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాల ఆర్థిక రాజకీయ ఎదుగుదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆమె స్పష్టం చేశారు. మహాత్మా పూలే ఆశించిన సామాజిక సమానత్వం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. మహిళా విద్యే సామాజిక మార్పుకు అసలైన పునాది అని నమ్మిన పూలే దంపతుల కృషి నేటికీ ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. కుల వివక్ష లేని సమాజం కోసం మహాత్మా పూలే గారు సాగించిన పోరాటం దేశ చరిత్రలో



చెరిగిపోని ముద్ర వేసిందని ప్రశంసించారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన పూలే స్ఫూర్తితోనే కోవూరు నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఆమె వెల్లడించారు. సమాజంలో అసమానతలను తొలగించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడటమే మహాత్మా పూలే గారికి సమర్పించే అసలైన నివాళి అని ఎమ్మెల్యే వెల్లడించారు.



## పూలే ఆశయాల బాటలో కూటమి ప్రభుత్వం

### ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు.

ఒంగోలు (చైతన్యరథం): జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఒంగోలు నగరంలోని కొత్త మార్కెట్‌లోని ఆయన విగ్రహానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలే సమాజంలో ఉన్న కుల వివక్షను ఎదుర్కొని, మహిళల విద్యకు పునాది వేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. సమాన సమాజ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్ఫ్యూజన్ స్టార్ అవినాష్ నోరు అదుపులో పెట్టుకోవాలి



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ నాయకుడు దేవినేని అవినాష్ పెద్ద కన్ఫ్యూజన్ స్టార్ అంటూ తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)పై అవినాష్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంటు కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్ , శాప్ డైరెక్టర్ ఎస్. సంతోష్ పాల్గొని మాట్లాడుతూ....దేవినేని అవినాష్ నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. మీడియా ముందుకు వచ్చే సరికి దేవినేని అవినాష్ మతిస్థిమిత్తం తప్పినట్లుగా మాట్లాడుతున్నాడని, ఎంపీగా ఒకసారి, ఎమ్మెల్యేగా రెండు సార్లు ఎన్నికల్లో పోటీ చేసి మూడు సార్లు కూడా డిపాజిట్లు కూడా రాకుండా ఓడిపోయే సరికి అవినాష్‌కు పూర్తిగా మతి భ్రమించిందా ? అన్న సందేహం తలెత్తుతుందన్నారు. మూడు సార్లు ప్రజల చేత తిరస్కరించబడిన ప్రజా తిరస్కార నేత దేవినేని అవినాష్ అన్నారు. పోటీ చేసిన మొదటి సారే 2.85లక్షల ఓట్ల భారీ మెజార్టీతో విజయవాడ ఎంపీగా గెలిచిన ప్రజా నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కేశినేని చిన్ని గురించి మాట్లాడే నైతిక అర్హత అవినాష్ కు లేదన్నారు. వైసిపి జగన్‌మోహన్‌రెడ్డిని లెవన్ రెడ్డి అని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారని దేవినేని అవినాష్ గింజుకుంటున్నాడని, 11 సీట్లుతో గెలిచిన జగన్‌ను 11 రెడ్డి అనక ఏమంటారని ప్రశ్నించారు. బుద్ధి, జ్ఞానం లేకుండా అవినాష్ మీడియా ముందు మాట్లాడుతున్నాడని, కనీసం కార్పొరేటర్‌గా కూడా గెలవలేని స్థాయి అవినాష్ ది అన్నారు. ఎంపీ అంటే మంచి పనులు చేయడమే ధ్యేయంగా ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి కోసం కేశినేని చిన్ని శ్రమిస్తున్నారని, వైసిపి పార్టీకి చెందిన దేవినేని అవినాష్‌కు ఎంపీ అంటే మట్టి, పేకాట అనిపిస్తుందన్నారు. సంస్కారం లేని, అరాచక వైసిపి పార్టీలో జగన్ మోహన్‌రెడ్డికి ఎరైవల్ డిపార్చర్‌గా పనిచేస్తున్న అవినాష్‌కు అంతకు మించి ఏం తెలుస్తుందని ఎద్దేవా చేశారు. గతంలో కార్మికుల జీతాలు ఎగ్గొట్టిన చరిత్ర అవినాష్ కుటుంబనిదే , వైసీపీ నాయకులదే అన్నారు.

# ప్రగతి పండుగల్లో పైపులైన్ ప్రారంభం

### పాల్గొన్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు



రాయదుర్గం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాయదుర్గం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న "ప్రగతి పండుగలు" కార్యక్రమంలో భాగంగా కనేకల్లు మండలం ఎన్. హనుమాపురం గ్రామంలో రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించిన త్రాగునీటి పైపు లైన్‌ను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, గతంలో ఎన్. హనుమాపురం గ్రామాన్ని త్రాగునీటి సమస్యలతో "నీళ్లు లేని హనుమాపురం"గా పిలిచేవారని, ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని తెలిపారు. గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ పైపు లైన్ నిర్మాణాన్ని పూర్తి చేశామని, ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి కోసం రహదారులు, విద్యుత్, నీటి వంటి మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఇళ్లు లేని పేదలకు ఇంటి పట్టాలను పంపిణీ జరిగింది.

# ప్రాజెక్టుల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా!

### వైసీపీ నేతలకు టీడీడీపీ నేత పూల నాగరాజు సవాల్



అనంతపురం (చైతన్యరథం): రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఆద్యుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు, వాటిని పూర్తి చేసే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్నారని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డితో కలిసి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూల నాగరాజు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ దొంగే దొంగ అన్నట్టుగా, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపిన వైసీపీ వారే మళ్లీ నిందలు వేస్తున్నారన్నారు. జగన్ పాలనలోనే ఆగిపోయిన రాయలసీమ లిఫ్టును కూటమి ప్రభుత్వం మళ్లీ ఎలా ఆపుతుందని ప్రశ్నించారు. ఆరేళ్లలో రూ. 12 లక్షల కోట్లు బడ్జెట్ ఖర్చు చేసిన జగన్ అందులో సీమ ప్రాజెక్టులకు ఇచ్చింది... కేవలం రూ. 2 వేల కోట్లు మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నవ్యాంధ్రలో రూ. 20 వేల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. బైరవాని తిప్ప, గుండ్రేవుల, పరిగి, వేదవతి, ఆర్డీఎస్, ప్రాజెక్ట్ లాంటి 102 రాయలసీమ ప్రాజెక్టుల పనుల్ని జీఓ 365తో జగన్ ప్రభుత్వం ఎందుకు రద్దు చేసిందని పూల నాగరాజు నిలదీశారు. చంద్రబాబుకు మంచి పేరు వస్తుందని చాలా ప్రాజెక్టులు ఆపిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ తో సహా నేటి రాయలసీమ ప్రాజెక్టుల్లో 80 శాతం ఎన్టీఆర్ చంద్రబాబు నిర్మించినవేనన్నారు. రాయలసీమ జలదాతలు ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. వైసిపి నాయకులు రైతులపై కపట ప్రేమలు చూపిస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. వైసీపీ హయాంలో రాయలసీమ ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై విడుదల చేసిన నిధులు, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చకు సిద్ధమా అని పూల నాగరాజు సవాల్ విసిరారు.

# ఉపాధి హామీ పథకం పేద కూలీలకు గొప్పవరం

### పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి (చైతన్యరథం): ఉపాధి హామీ పథకం పేద కూలీలకు గొప్ప వరమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి సాయి ఆరంభంలో శనివారం నియోజకవర్గంలోని వీబీజీ రాంజీ (ఉపాధి హామీ) పథకం ద్వారా పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందితో డ్వామా అధికారులు నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ సిబ్బంది బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచేసి కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ సిబ్బంది ఎంతో కీలకమని సూచించారు. గ్రామంలో కూలీల సంఖ్యను పెంచి మీ పనితీరును పరుచుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పాల్గొంటున్న కూలీల నమోదు హాజరు శాతాన్ని తప్పనిసరిగా ఆన్లైన్ చేసి సక్రమంగా వేతనాలు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. మీరు బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు పనితీరు ఆధారంగా నూతన టెక్నాలజీతో పనితీరును బేరీజు వేస్తూ ర్యాంకింగ్ వస్తోందన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి మంత్రులు ఎమ్మెల్యేలకు ఇచ్చిన ప్రోగ్రెస్ రిపోర్టు తరహాలోనే జిల్లా స్థాయిలో పనిచేసే అధికారులకు కూడా నూతన టెక్నాలజీతో ర్యాంకింగ్ వస్తుందని వెల్లడించారు. మీరు పని చేసే విధానాన్ని కూలీల సంఖ్య ఆధారంగా ఉపాధి హామీ ఏ సిబ్బంది ఏవిధంగా పని చేస్తున్నారో కూడా ఈ ర్యాంకింగ్ ఆధారంగా వివరాలు వస్తాయని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఉపాధి హామీ సిబ్బంది పనితీరు ఏమాత్రం సక్రమంగా లేదని దాన్ని మరింత మెరుగుపరచుకొని కూలీల సంఖ్య పెంచుకోవాలని సూచించారు. కేవలం 19 రోజుల్లో ఉపాధి హామీ లో మీకు ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించాలని సూచించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ, ఉపాధి హామీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఎంతో మేలు అన్నారు. నియోజవర్గంలో ప్రతి గ్రామంలో కూలీల సంఖ్య ఎక్కువ పెంచాలని సూచించారు. తక్కువ కూలీలు ఉన్న ఉపాధి హామీ సిబ్బంది పని తీరు మెరుగుపరుచుకోక పోతే మీరే తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు. కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించి పేదలను ఆర్థికంగా ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపిడి రమేష్ బాబు నియోజకవర్గ ఉపాధి హామీ ఏపీవోలు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



నార్పల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.



కర్నూలు టీడీపీ అధ్యక్షురాలు కృష్ణమ్మ ఆధ్వర్యంలో మహాత్మా పూలేకు నివాళి

# సమస్యలు సత్వరం పరిష్కారం కావాలి

### అధికారులకు మంత్రి బీసీ జనార్ధరెడ్డి ఆదేశం

బనగానపల్లె (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. నేటి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.



# ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే కళ్యాణదుర్గం అమిలినేని

కళ్యాణదుర్గం (చైతన్యరథం): అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణకు దిగువ కులాల ప్రజలకు సమానహక్కులు కల్పించడం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తన కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే గారు ముఖ్యంగా అంటరానితనం, కులవ్యవస్థను పూర్తిగా రూపు మాపడం కోసం పనిచేశారని అలాంటి గొప్ప వ్యక్తి ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు.




యూరప్‌లోని డెన్మార్క్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద సంబరాల్లో పాల్గొన్న తెలుగు యువత



సౌదీ అరేబియాల్లో జుబైల్‌లో జై అమరావతి నినాదాలు చేస్తున్న ప్రవాసాంధ్రులు

# మిన్నంటిన 'అమరావతి' నినాదాలు

## యూరప్‌లో ప్రవాసాంధ్రులు, తెలుగు యువత సంబరాలు

**డెన్మార్క్ (యూరోప్):** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతి నిర్ణయిస్తూ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన సందర్భంగా యూరప్‌లోని డెన్మార్క్‌లో తెలుగు యువత ఆధ్వర్యంలో భారీ సంబరాలు నిర్వహించారు. అమరావతికి లభించిన మద్దతుపై అక్కడి ప్రవాసాంధ్రులు సంతోషం వ్యక్తం చేశారు. భారత జెండాలు, అమరావతి పోస్టర్లు, బ్యానర్లతో వేడుక జరిగిన ప్రాంగణం కళకళలాడింది. యువత, కుటుంబ సభ్యులు అందరూ సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఆ ప్రాంతమంతా నినాదాలు, శుభాకాంక్షలతో మార్మోగింది. అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. టీడీపీ డెన్మార్క్ అధ్యక్షుడు హరిబాబు చెరుకూరి మాట్లాడుతూ అమరావతి అభివృద్ధిని ఇకపై ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణం అప్రతిహతంగా కొనసాగుతుందని, ఇది ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు ఒక బలమైన పునాది అవుతుందన్నారు. యూరోపియన్ రీజియన్ కౌన్సిల్ మెంబర్ అమర్నాథ్ పోతూరి ఈ నిర్ణయం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపిస్తుందన్నారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుభవం, యువ నాయకుడు నారా లోకేష్ ఆలోచనలు, జనసేనాని పవన్‌కల్యాణ్ సంపూర్ణ సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని డెన్మార్క్ తెలుగు యువత ధీమా వ్యక్తం చేసింది. అమరావతిని ఒక అద్భుత నగరంగా మార్చే సత్తా ఈ నాయకత్వానికే ఉందని వారు ముక్తకంఠంతో చాటిచెప్పారు.

### సౌదీలో విజయోత్సవం

**జుబైల్:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించడంతో సౌదీ అరేబియాలోని జుబైల్‌లో ప్రవాసాంధ్రులు విజయోత్సవం నిర్వహించారు. ఖలీద్ సైఫుల్లా, కోగంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన సంబరాల్లో ప్రముఖులు బర్ద్వాజ్, బాలుసు నాగేశ్వరరావు, చంద్రశేఖర్, పట్టాభిరామయ్య, ఫణి చలసాని, శ్రీనివాస మాట్లాపర్తి, వెంకట సాయిరాం పాల్గొన్నారు.

---

టీఎఫ్ఏఎస్ ఆధ్వర్యంలో 25న

# డయాబెటిస్ ఫ్రీ వెబినార్

ముఖ్య వక్తగా డాక్టర్ బైరి శ్రీనివాసరావు

**యూఎస్ఏ:** అమెరికాలోని ప్రముఖ ప్రవాసాంధ్ర సంస్థ తెలుగు కళా సమితి (TFAS) ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా ఒక ప్రత్యేక వెబినార్ నిర్వహిస్తోంది. "ప్రకృతి వైద్యం ద్వారా షుగర్ వ్యాధి నివారణ, నిర్వహణ" అంశంపై ఈ కార్యక్రమం జరగనుంది.



అమరావతిలోని మంతెన సత్యనారాయణరాజు నేచర్ క్యూర్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బైరి శ్రీనివాసరావు ముఖ్య వక్తగా ప్రసంగిస్తారు. షుగర్ వ్యాధి రావడానికి గల ముఖ్య కారణాలు, యోగా, ఆహార నియమాలు, ఉపవాసం, జీవనశైలిలో మార్పుల ద్వారా వ్యాధిని ఎలా నియంత్రించగలం అనే అంశాలపై ఆయన అవగాహన కల్పిస్తారు.

తేదీ: శనివారం, ఏప్రిల్ 25

సమయం: ఉదయం 11:30 AM (USA EST) / రాత్రి 9:00 PM (భారత కాలమానం)

జూమ్ లింక్: https://tinyurl.com/2026TFASnaturopathy

టీఎఫ్ఏఎస్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యులు: మధు అన్న (201) 674 5447, లోకేందర్ గిరకాల (718) 709 6639, అరుంధతి శాఖెల్లి (732) 735 3786, వెంకట సత్య టాటా (973) 985 3409, శేషగిరిరావు కంభంమెట్టు (732) 910 3966, వరలక్ష్మి రాధాకృష్ణ (774) 288 9365, వాణి కునిశెట్టి (732) 666-2115, లత దేవి మడిశెట్టి (973) 964 4249, ప్రసాద్ వూటుకూరు (732) 789-0272

ఆసక్తి గల వారు పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి లేదా వెబినార్ లింక్ ద్వారా నేరుగా జాయిన్ అవ్వవచ్చు. షుగర్ వ్యాధితో బాధపడేవారు, ఆరోగ్యకరమైన జీవనశైలిని పొందాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

---



# 'నాట్స్' సేవా దృక్పథం

## నిరుపేదల ఆకలి తీరుస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం సభ్యులు

## మిస్సోరి చాప్టర్ ఆధ్వర్యంలో 2.88 టన్నుల ఆహార పదార్థాల పంపిణీ

**సెయింట్ లూయిస్:** 'భాషే రమ్యం.. సేవే గమ్యం' నినాదంతో ముందుకు సాగుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) పేదలకు ఆహారం అందించే ఫుడ్ బ్యాంక్‌లో సేవలు అందించింది. మిస్సోరి చాప్టర్ ఆధ్వర్యంలో బ్రిడ్టన్‌లోని సెయింట్ లూయిస్ ఏరియా ఫుడ్ బ్యాంక్‌లో 'నాట్స్' సభ్యులు ఈ సేవలు అందించారు. నాట్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా దృక్పథం చాటుకున్నారు. సుమారు 30 మంది వాలంటీర్లు రెండు గంటల పాటు శ్రమించి మొత్తం 5,766 పౌండ్ల (సుమారు 2.88 టన్నుల) ఆహార పదార్థాలను వర్గీకరించి ప్యాకింగ్ ప్రక్రియను పూర్తి చేశారు.

ఈ సేవా కార్యక్రమంలో నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రమేష్ బెల్లం, నాట్స్ మిస్సోరి చాప్టర్ కో-ఆర్డినేటర్ సందీప్ కొల్లిపర, జాయింట్ కో-ఆర్డినేటర్ అన్వేష్ చాపరాల సహా మధుసూదన్ దద్దాల, నరేష్ రాయంకుల తదితర ముఖ్య సభ్యులు కీలక పాత్ర పోషించారు. నాట్స్ వాలంటీర్లు ఇందులో ఎంతో ఉత్సాహంగా తమ విలువైన సేవలు అందించారు. తక్కువ సమయంలోనే ఇంత భారీ మొత్తంలో ఆహారాన్ని నిరుపేదలకు పంపిణీ చేసేందుకు వీలుగా సిద్ధం చేయడం పట్ల ఫుడ్ బ్యాంక్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ 'నాట్స్' ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలతో స్థానిక ప్రజలకు అండగా ఉంటామని 'నాట్స్' మిస్సోరీ చాప్టర్ నిర్వాహకులు పేర్కొన్నారు. ఫుడ్ బ్యాంక్‌లో సేవలు అందించిన సభ్యులను 'నాట్స్' చైర్మన్ కిషోర్ కంచర్ల, నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడి ప్రత్యేకంగా అభినందించారు.



---

'మాటా' నెలవారీ న్యాయ సదస్సు...

# 25న ప్రత్యేక సెమినార్

మూడు అంశాలపై ప్రధాన చర్చ

**యూఎస్ఏ:** మన అమెరికా తెలుగు సంఘం (MATA) సామాజిక బాధ్యతలో భాగంగా ప్రవాస భారతీయుల కోసం ప్రత్యేకంగా నెలవారీ న్యాయ సదస్సు నిర్వహిస్తోంది. ఈ నెల 25వ తేదీ శనివారం మధ్యాహ్నం 12 నుంచి 1.30 వరకు ఆన్‌లైన్ వేదికగా జరుగుతుంది. దక్షిణాసియా కమ్యూనిటీ ఎదుర్కొంటున్న కీలకమైన న్యాయ వలస సంబంధిత అంశాలపై అవగాహన కల్పించడమే ఈ సెమినార్ ప్రధాన ఉద్దేశం.

ఈ సదస్సులో ప్రధానంగా మూడు అంశాలపై నిపుణులు చర్చించనున్నారు. దక్షిణాసియా కుటుంబాలు ఎదుర్కొంటున్న ఫ్యామిలీ లా సవాళ్లు మొదటి అంశం కాగా రెండోది ఫ్యామిలీ బేస్డ్ ఇమ్మిగ్రేషన్‌లో వస్తున్న తాజా మార్పులు హ్యూమానిటేరియన్ వీసా మార్గాల గురించి వివరించనున్నారు. మూడోది ఎంతో కీలకమైన హెచ్-1బి క్యాప్ ఫైలింగ్స్ వీసా అపాయింట్‌మెంట్లు ఎఫ్-1 ఓపీటీ/సీపీటీ మార్పులపై తాజా అప్‌డేట్స్ అందించనున్నారు. సంక్లిష్టమైన చట్టపరమైన సమస్యలను ఎదుర్కొంటున్న వ్యక్తులకు కుటుంబాలకు సరైన మార్గదర్శకత్వం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

ఈ సదస్సుకు రాజన్ లీగల్ పీసీ వ్యవస్థాపకులు మహేష్ రాజన్ (జుంర), సీనియర్ అసోసియేట్ అస్మా వార్సీ (జుంర) ముఖ్య వక్తలుగా వ్యవహరించనున్నారు. వీరు తమ సుదీర్ఘ అనుభవంతో కమ్యూనిటీ సభ్యుల సందేహాలను నివృత్తి చేస్తారు. ప్రేమా రొద్దం మోడరేటర్‌గా వ్యవహరిస్తారు. కళ్యాణి బెల్లంకొండ లీగల్ సెమినార్ కో-ఆర్డినేటర్ కమ్యూనిటీ సర్వీసెస్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తూ ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

ఈ ఉచిత సెమినార్‌లో పాల్గొనడానికి నిర్దేశించిన జూమ్ లింక్ ద్వారా కమ్యూనిటీ సభ్యులు చేరవచ్చు. మరిన్ని వివరాలకు మేటా హెల్ప్‌లైన్ నంబర్లను లేదా వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు.

---

# 'నాట్స్' పిట్స్‌బర్గ్ చాప్టర్ ఆధ్వర్యంలో 'కిడ్స్ ఫన్'

**పిట్స్‌బర్గ్:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) పిట్స్‌బర్గ్ విభాగం చిన్నారుల కోసం ప్రత్యేకంగా 'కిడ్స్ ఫన్ 2026' నిర్వహిస్తోంది. పిల్లల్లోని సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారికి వినోదాన్ని పంచే లక్ష్యంతో ఈ ఈవెంట్‌ను రూపొందించారు. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల కోసం పలు ఆసక్తికరమైన అంశాలను చేర్చారు. ఉచితంగా నేర్చుకునే కర్సివ్ రైటింగ్‌తో పాటు ఆర్ట్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించనున్నారు. విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టేందుకు మ్యాథ్ క్విజ్, భక్తి మార్గంలో శ్లోకాలు, భగవద్గీత పఠనం నిర్వహిస్తారు. చిన్నారులకు ఇష్టమైన లెగో ఆటలను కూడా ఇందులో చేర్చారు. పిల్లలు ఈ కార్యకలాపాలను తమకు వీలైన సమయంలో పూర్తి చేసి ఈవెంట్ హాల్లో సమర్పించవచ్చు. ఆసక్తి గలవారు natsworld.org/ kidsclub2026 వెబ్‌సైట్ ద్వారా లేదా ఫ్లయర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల, ప్రెసిడెంట్ శ్రీహరి మందడి పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈవెంట్‌కు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం natspittsburgh @natsworld.org ఈమెయిల్ ద్వారా లేదా ఎన్ఏటీఎస్ హెల్ప్ లైన్ నంబర్ల ద్వారా సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

చైతన్యరథం

# బెంగాల్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే శాంతిభద్రతలు

### ప్రధాని నరేంద్ర మోదీ



పశ్చిమబెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళన లో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ కి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతు న్నారని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడు తూ 'పశ్చిమబెంగాల్ నుంచి చొరబాటు దారులందరినీ తరిమే స్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# రజనీకాంత్, ధనుష్ ఇళ్లకు బాంబు బెదిరింపులు

### సోదాలు చేపట్టిన పోలీసులు




చెన్నై: తమిళనాడులో బాంబు బెదిరింపులు తరచుగా కలకలం సృష్టిస్తున్నాయి. అది కూడా సెలెబ్రిటీలను టార్గెట్ చేసుకుని బాంబు బెదిరింపులు రావటం అధికారులకు తలనొప్పి గా మారింది. ప్రతీ నెలా రాజకీయ, సినీ ప్రముఖుల ఇళ్లకు బాంబు బెదిరింపులు వస్తూనే ఉన్నాయి. తాజాగా, ఇండియన్ సూపర్ స్టార్స్ రజినీకాంత్, ధనుష్ ఇళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ మేరకు డీజీపీ కార్యాలయానికి బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అధికారులు అలర్ట్ అయ్యారు. రజినీకాంత్, ధనుష్ ఇళ్ల దగ్గర సోదాలు నిర్వహిస్తున్నారు.

**గత ఏడాది కూడా..**

గత ఏడాది అక్టోబర్ నెలలో చెన్నై పోయస్ గార్డెన్‌లో ఉన్న రజినీకాంత్, ధనుష్ ఇళ్లతో పాటు కీల్పాక్కంలో ఉన్న టీఎన్ సీసీ అధ్యక్షుడు సెల్వపెరుతంగై ఇంటిని పేల్చేస్తామంటూ బెదిరింపు లు వచ్చాయి. ఈ మేరకు అక్టోబర్ 27వ తేదీన చెన్నైలోని డీజీపీ కార్యాలయానికి మెయిల్ వచ్చింది. దీంతో అధికారులు అప్ర మత్తమయ్యారు. వెంటనే బాంబు స్క్వాడ్ టీమ్స్, డాగ్ స్క్వాడ్స్‌ని రంగంలోకి దింపారు. రజినీకాంత్, ధనుష్, సెల్వపెరుతంగై ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అక్కడ ఎలాంటి బాంబులు లేకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అంతకు కొన్ని రోజుల ముందు.. అక్టోబర్ 13వ తేదీన సీఎం స్టాలిన్, రజినీ కాంత్ ఇళ్లకు ఇలాంటి బెదిరింపు మెయిల్స్ వచ్చాయి.

# ఆ లీక్‌ను బీజేపీతో ముడిపెట్టొద్దు: అన్నామలై



కోయంబత్తూరు: సెన్సార్ బోర్డు సమస్యలతో విడుదలలో జాప్యమైన విజయ్ 'జననాయగన్' సినిమా ఇప్పుడు థియేటర్‌కు రాకుండానే ఇంటర్‌నెట్‌లో లీక్ కావడం హాట్‌టాపిక్ అయింది. దీనిపై దక్షిణాది పరిశ్ర మకు చెందిన పలువు రు ప్రముఖులు సోషల్ మీడియాలో ఘాటుగా స్పందించారు. దీనికి తాజాగా రాజకీయ రంగు కూడా పులుముకుంటోంది. ఈ చిత్రం ఆన్‌లైన్‌లో లీక్ కావడం వెనుక కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ పాత్ర ఉందంటూ టీవీకే ఆరోపణలు చేసింది. అయితే ఈ రోపణలను తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై వెంటనే ఖండించారు. ఇవి రాజకీయ దిగజారుడు ఆరోపణలుగా కొట్టివేశారు. 'జననాయగన్' సినిమా లీక్ కావడం చట్టవిరుద్ధమైన చర్య అని, ఈ చిత్రం పైరేటెడ్ వెర్షన్‌కు ప్రజలు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

కోయంబత్తూరులో పార్టీ అభ్యర్థి తరఫు ప్రచారం సాగిస్తున్న అన్నామలై శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ఈ వివాదంలోకి బీజేపీని ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. సినిమాల విడుదల, లీక్ వ్యవహారాల్లో పార్టీకి ఎలా ప్రమేయం ఉంటుందని నిలదీశారు. వదంతులు వ్యాప్తి చేస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్వార్థ ప్రయోజనాల కోసం బీజేపీని ఇందులోకి లాగడం సరికాదని చెప్పారు. విజయ్ అభిమానులలో తాను కూడా ఉన్నానని, అధికారికంగా సినిమా విడుదల కాగానే థియేటర్‌కు వెళ్లి సినిమా చూస్తానని అన్నామలై చెప్పారు. ఒక సినిమా వెనుక ఎంతోమంది కష్టం, ప్రొడక్షన్ కంపెనీల పెట్టుబడులు వంటివి ఎన్నో ఉంటాయని, ప్రజలు ఆన్‌లైన్‌లో లీక్ అయిన వీడియోలను చూడకుండా వాటికి దూరంగా ఉండాలని కోరారు.



### పార్లమెంటు ప్రాంగణంలో

# రాహుల్‌తో ముచ్చటించిన మోదీ

న్యూఢిల్లీ: మహాత్మా జ్యోతిబాపూలే 200వ జయంతి సందర్భం గా పార్లమెంటు ప్రాంగణంలో శనివారం ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళు లర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్దిసేపు సంభాషించుకున్నారు. తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీనడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరి పై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇటీవల కాలంలో పలు పబ్లిక్ స్పీచ్‌లు, రాజకీయ ర్యాలీల్లో మోదీ, రాహుల్ మధ్య విమర్శలు చోటుచేసుకున్నాయి. మోదీ రాజీపడే నేత అని, మన విదేశాంగ విధానం మోదీ పర్సనల్ పాలసీగా మారిందని, ఆయన ఏమి చేయాలో ఏమి చేయకూ డదో ట్రంప్ నిర్దేశిస్తుంటారని రాహుల్ విమర్శలు గుప్పించా రు. రాహుల్ విమర్శలను మోదీ తిప్పికొట్టుతూ, ఆయనొక స్వయం ప్రకటిత రాజకుమారుడని చురకలు వేశారు.

# 'కుంభమేళా' మోనాలిసా మైనర్

**- 16 ఏళ్లే అని నిర్ధారించిన ఎస్టీ కమిషన్**

**- భర్త ఫర్మాన్‌పై పోక్సో కేసు నమోదు**



ఖర్‌గోన్: 'మహాకుంభ్' ఫేమ్ మోనాలిసా పెళ్లి వ్యవహారంలో తాజాగా ఓ పెద్ద ట్విస్ట్ చోటుచేసుకుంది. గత నెల ఓ ముస్లిం వ్యక్తిని వివాహం చేసుకున్న ఆమె.. మైనర్ అని, వయసు 16 ఏళ్లేనని దర్యాప్తులో గుర్తించారు. దీంతో ఆమె భర్త ఫర్మాన్‌పై మధ్యప్రదేశ్‌లోని ఖర్‌గోన్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అదేవిధంగా బీఎన్ఎస్ చట్టం కింద నేరపూరిత కుట్ర, చట్టవిరుద్ధమైన వివాహ సంబంధిత సెక్షన్లతో పాటు ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కూడా అభియోగాలు మోపారు. వివాహం చేసుకునే నాటికి ఆమె వయసు 16 ఏళ్ల 2 నెలల 12 రోజులు అని షెడ్యూల్డ్ తెగల(ఎస్టీ) జాతీయ కమిషన్ నిర్ధారించింది. గత నెలలో మోనాలిసా అకస్మాత్తుగా ఓ ముస్లిం వ్యక్తిని కేరళలోని నైనార్ దేవాలయంలో వివాహం చేసుకోవడం కూడా సంచలనమైంది. ఇది ఒక 'లవ్ జిహాద్' పెళ్లి అని, దీనికి కేరళలోని సీపీఎం నాయకులు, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సభ్యులు సహకరించారని ఆరోపిస్తూ ప్రథమ్ దూబే అనే ఓ న్యాయవాది ఈ వ్యవహారాన్ని ఎస్టీ జాతీయ కమిషన్ ముందుకు తీసుకొచ్చారు.



# ట్రెక్కింగ్‌కు వెళ్లి మిస్సింగ్..

### 4 రోజుల తర్వాత శవమై తేలిన బాలిక

బెంగళూరు: కర్ణాటకలోని చంద్రద్రోణ హిల్స్‌లో ట్రెక్కింగ్‌కు వెళ్లి మిస్ అయిన కేరళ బాలిక శ్రీనంద శవమై కనిపించింది. మాణిక్యధార వ్యూపాయింట్ దగ్గర 1500 అడుగుల కింద శ్రీనం ద శవాన్ని అధికారులు గుర్తించారు. కేరళలోని పాలక్కాడ్‌కు చెందిన 14 ఏళ్ల శ్రీనంద పదవ తరగతి చదువుతోంది. నాలుగు రోజుల క్రితం 40 మంది కుటుంబసభ్యులతో కలిసి కర్ణాటక ట్రిప్‌కు వచ్చింది. మొదట అందరూ కలిసి హంపీ వెళ్లారు. అక్కడినుంచి ఏప్రిల్ 7వ తేదీన చిక్కమంగళూరు వచ్చారు. మధ్యాహ్నం చంద్రద్రోణ హిల్స్‌లో ట్రెక్కింగ్‌కు వెళ్లారు. ఆరు గంటల సమయంలో చీకటి పడ్డ తర్వాత శ్రీనంద కనిపించ కుండా పోయింది. కుటుంబసభ్యులు ఎంత వెతికినా లాభం లేకుండాపోయింది. కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీనందను చివరగా మాణిక్యధార ప్రాంతంలో చూశామని చెప్పారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శ్రీనంద మిస్సింగ్ దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. బాలిక తల్లిదండ్రులు.. 'మా కూతుర్ని ఎవరో కిడ్నాప్ చేసి ఉంటారు'అని అనుమానం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై కర్ణాటక హోం మంత్రి జీ పరమేశ్వర మాట్లాడుతూ 'బాలిక కిడ్నాప్ అయిందని కొంతమంది.. ఆమె ఎవరి వెంటో వెళ్లిందని మరికొంతమంది అంటున్నారు. ఆమె ఎక్కడుందో తెలిస్తే కానీ, ఏం జరిగిందో తెలియదు' అని అన్నారు. అధికారులు సెర్చ్ ఆపరేషన్స్ వేగవంతం చేశారు. థర్మల్ కెమెరాలు, డ్రోన్ల సాయంతో బాలిక కోసం అన్వేషించా రు. నాలుగురోజుల తర్వాత విషాదం వెలుగుచూసింది. మాణిక్యధార వ్యూపాయింట్ దగ్గర 1500 అడుగుల కింద శ్రీనంద శవం కనిపించింది. పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం రిపోర్టు వస్తే ఆమె చావుకు కారణం ఏంటన్నది తెలుస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇక, పోలీసులు బాలిక తల్లిదండ్రుల ఫోన్లు సీజ్ చేశారు.

# మా చమురు కొనండి

## ప్రపంచ దేశాలకు అమెరికా అధ్యక్షుడి ఆఫర్



ఇరాన్‌తో శాంతి చర్చలకు ముందు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు అతిపెద్ద చమురు ఆర్థిక వ్యవస్థలైన రష్యా, సౌదీ అరేబియాకంటే తమవద్దే ఎక్కువ చమురు ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యంత నాణ్యత కలిగిన చమురు, గ్యాస్‌ను నింపుకోవడానికి ప్రపంచ దేశాలకు చెందిన అనేక ఖాళీ చమురు ట్యాంకర్లు అమెరికా తీరంవైపు వస్తున్నాయని పేర్కొన్నారు. 'మేము మీకోసం ఎదురు చూస్తున్నాం.. త్వరితగతిన స్పందించండి' అంటూ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎక్కడికైనా చమురు ఎగుమతి చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందన్నారు. మరికొన్ని గంటల్లో ఇరుదేశాల మధ్య చర్చలు ప్రారంభమవ్వనున్న నేపథ్యంలో ఇరాన్ అమెరికాకు పలు షరతులు విధిస్తుండడంతో కాల్పుల విరమణ ప్రయత్నాలు ఆలస్యమవుతున్నాయి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బృందం పాకిస్థాన్‌కు వచ్చి నాలుగు గంటలకుపైగా అయినప్పటికీ, ఇరాన్ ప్రతినిధులతో ఇంకా ప్రత్యక్ష చర్చలు జరపలేదు. పాకిస్థాన్ ప్రధాని షరీఫ్ ఇప్పటికే వాన్స్‌తో సమావేశమయ్యారు. ప్రస్తుతం ఇరాన్ అధికారుల బృందం పాక్ అధికారులతో చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. లెబనాన్‌లో కాల్పుల విరమణ, స్తంభింపజేసిన ఇరాన్ నిధుల విడుదల అనే రెండు షరతులను ఇరాన్ అమెరికా ముందు ఉంచింది. అవి అమలైతేనే చర్చలు జరుగుతాయని స్పష్టం చేసింది.

# విదేశాల్లో ఇరాన్ ఆస్తులు

## విడుదలకు అమెరికా అంగీకరించిందా?



పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలకు ముగింపు పలికేందుకు పాకిస్థాన్ వేదికగా అమెరికా-ఇరాన్‌లు చర్చలు జరిపేందుకు సిద్ధమయ్యాయి. ఇరాన్ షరతుల నేపథ్యంలో అసలు ఈ చర్చలు జరుగుతాయో లేదోనన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో వీటికి సంబంధించి కీలక పురోగతి చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. ఖతార్‌తోపాటు కొన్ని విదేశీ బ్యాంకుల్లో స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేసేందుకు అమెరికా అంగీకరించినట్టు సంబంధిత వర్గాల సమాచారం. లెబనాన్‌లో కాల్పుల విరమణ, స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తుల విడుదల అనే రెండు షరతులు అమలైతేనే చర్చలు జరుగుతాయని ఇరాన్ చెబుతోన్న విషయం తెలిసిందే. అయితే, వీటిలో స్తంభింపజేసిన ఆస్తుల్లో ఎంత మొత్తం విడుదల చేసేందుకు అమెరికా అంగీకరించిందనే విషయం తెలియరాలేదు. కేవలం ఖతార్ స్తంభింపజేసిన 6బిలియన్ డాలర్లను విడుదల చేసేందుకు ట్రంప్ యంత్రాంగం అంగీకరించినట్టు సమాచారం. దీనిపై అగ్రరాజ్యం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటన రాకపోవడం గమనార్హం.

**విదేశాల్లో ఇరాన్ నిధులు..**

విదేశాలకు చమురు విక్రయించడం ద్వారా ఇరాన్‌కు భారీగా డబ్బు సమకూరినప్పటికీ వాటిని ఉపయోగించుకోలేకపోతోంది. ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షల కారణంగా ఇవన్నీ స్తంభించిపోయాయి. ఆయా దేశాల బ్యాంకు ఖాతాల్లోనే అనేక బిలియన్ డాలర్లు ఉండిపోయాయి. కేవలం ఖతార్ బ్యాంకుల్లోనే ఆరు బిలియన్లు ఉన్నట్లు అంచనా. అయితే, వీటిని అమెరికా-ఇరాన్ల మధ్య జరిగిన ఓ ఒప్పందంలో భాగంగా 2023లోనే విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ.. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయడంతో నాటి బైడెన్ యంత్రాంగం మళ్లీ స్తంభింపజేసింది.

## 39 రోజుల యుద్ధంలో

# 39 అమెరికా విమానాలు ధ్వంసం



ఇరాన్‌పై చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో అమెరికా సైన్యానికి భారీ నష్టం వాటిల్లినట్టు తెలుస్తోంది. దాదాపు 39 రోజులు కొనసాగిన యుద్ధంలో.. అగ్రరాజ్యానికి చెందిన 39 విమానాలను ఇరాన్ ధ్వంసం చేసినట్లు సమాచారం. ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్తో కలిసి ఇరాన్‌పై అగ్రరాజ్యం విరుచుకుపడటంతో పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు చెలరేగాయి. ఇరాన్ ప్రతీకార దాడులతో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. ఐదు వారాలకు పైగా కొనసాగిన ఈ ఘర్షణల్లో.. యూఎస్‌కు చెందిన 39 విమానాలు ధ్వంసమైనట్టు తెలుస్తోంది. మరో 10 విమానాలు వివిధస్థాయిల్లో దెబ్బతిన్నట్లు సమాచారం. మీడియా ప్రకారం కూలిన వాటిల్లో.. ఒక ఏ-10, నాలుగు ఎఫ్-15 స్ట్రైక్ ఈగిల్ యుద్ధవిమానాలు ఉన్నాయి. ఇరాన్ గగనతలంలో అమెరికా ఎఫ్-35 స్టెల్త్ యుద్ధవిమానం ఒకటి దెబ్బతింది. అగ్రరాజ్యం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఈ ఐదోతరం యుద్ధ విమానం పోరాటంలో శత్రు దాడికి గురికావడం ఇదే తొలిసారి.

సౌదీ అరేబియాలోని ఓ వైమానిక స్థావరంపై ఇరాన్ జరిపిన క్షిపణి దాడిలో.. ఐదు కేసీ-135 రీఫ్యూయలింగ్ విమానాలు దెబ్బతిన్నాయి. అయితే, వాటిల్లో కొన్నింటికి మరమ్మతులు చేశారు. సౌదీ వైమానిక స్థావరంపై జరిగిన దాడిలో అగ్రరాజ్యానికి చెందిన అత్యాధునిక 'బోయింగ్ ఈ-3 సెంట్రీ నిఘా విమానం కూడా తీవ్రంగా ధ్వంసమయ్యింది. ఇక, యూఎస్‌కు చెందిన నాలుగు ఖీ-15జు ఫైటర్ జెట్లు కూడా కూలిపోయాయి. వీటిల్లో మూడు కువైట్‌లో జరిగిన 'ఫ్రెండ్లీ ఫైర్'లో భాగంగా కూలినట్లు యూఎస్ సెంటకామ్ పేర్కొంది. కువైట్లోని అమెరికా స్థావరంపై జరిగిన డ్రోన్ దాడిలో ఒక సిహెచ్-47 చినూక్ హెలికాప్టర్ ధ్వంసమైందని ఇరాన్ మీడియా పేర్కొంది. ఇవికాక.. ఈ ఘర్షణల్లో అమెరికాకు చెందిన డ్రోన్ విభాగానికి భారీగా నష్టం జరిగింది. దాదాపు 24 ఎం క్యూ 9ఏ డ్రోన్లు ధ్వంసమయ్యాయి.

## కాల్పుల విరమణ తరువాత..

# భారత్‌కు తొలి ఎల్పీజీ నౌక



గల్ఫ్‌నుంచి భారీ ఎల్పీజీ లోడ్‌తో భారత్‌కు బయల్దేరిన మరో నౌక 'జగ్ విక్రమ్' హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత జలసంధిని దాటిన ఈ నౌక ఈ మధ్యాహ్నానికి గల్ఫ్ ఆఫ్ ఒమన్లోకి ప్రవేశించింది. మరికొద్ది రోజుల్లో ఇది భారత్‌కు చేరుకోనుంది. అమెరికా- ఇరాన్ కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత హర్మూజ్‌ను దాటిన మొట్టమొదటి నౌక ఇదే. ఈ గ్యాస్ ట్యాంకర్ 20,000 టన్నుల ఎల్పీజీని తీసుకురానుంది. జలసంధిని దాటడానికి అనుమతి కోసం జగ్ విక్రమ్ వారానికి పైగా గల్ఫ్ జలాల్లో ఎదురుచూసినట్లు షిప్పింగ్ డేటా నివేదికలు వెల్లడించాయి. ఈ ట్యాంకర్ ముంబయిలోని గ్రేట్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనీ యాజమాన్యానికి చెందినదిగా తెలుస్తోంది. మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోనే ఉన్నాయని.. త్వరలో అవి కూడా ఇదే మార్గం గుండా భారత్‌కు చేరుకునే అవకాశం ఉందని నివేదికలు పేర్కొన్నాయి. వాటిలో ఒక ఎల్పీజీ గ్యాస్ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎ ట్యాంకర్, ఒక రసాయన ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటైనర్ నౌకలు, రెండు బల్క్ క్యారియర్లు, మూడు ఇతర నౌకలు ఉన్నట్లు తెలుస్తోంది.

# అప్పుల్లో నిండామునిగి..

## పరారైన బైడెన్ కుమారుడు



అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ దేశాన్ని వీడినట్టు తెలుస్తోంది. హంటర్ బైడెన్ విదేశాల్లో నివసిస్తున్నట్టు ఆయన న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఎక్కడున్నారన్న విషయంపై తనకు కూడా స్పష్టత లేదన్నారు. తనకు చెల్లించాల్సిన 50,000 డాలర్ల బకాయిలను కూడా చెల్లించలేదని తెలిపారు. అమెరికాలో 17 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.158కోట్లు) అప్పు ఉన్న సమయంలో హంటర్ యూఎస్‌ను వీడడం గమనార్హం. తాను అప్పుల్లో కూరుకుపోయినట్లు హంటర్ బైడెన్ గతేడాది ఓ ఇంటర్వ్యూలోనూ వెల్లడించారు. హంటర్ బైడెన్ ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో ఉండే అవకాశం ఉన్నట్టు అమెరికా అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**హంటర్‌పై కేసులు..**

2018లో తుపాకీ కొనుగోలు సందర్భంగా ఆయుధ డీలరుకు ఇచ్చిన దరఖాస్తు ఫారంలో హంటర్ తప్పుడు సమాచారం ఇచ్చారు. తాను అక్రమంగా డ్రగ్స్ కొనుగోలు చేయలేదని, వాటికి బానిస కాలేదని, తనవద్ద అక్రమంగా ఆయుధం లేదని వెల్లడించారు. అయితే అది తప్పని తేలింది. అప్పటికే హంటర్ డ్రగ్స్ అక్రమంగా కొనుగోలు చేశారు. కాలిఫోర్నియాలో 1.4 మిలియన్ డాలర్ల పన్ను ఎగవేత ఆరోపణలపై కేసు నమోదైంది. అక్రమ ఆయుధం కొనుగోలు వ్యవహారంలో హంటర్‌పై నమోదైన కేసులో 2024 జూన్‌లో న్యాయస్థానం ఆయనను దోషిగా తేల్చింది. అమెరికా అధ్యక్ష పీఠం నుంచి దిగిపోయే సమయంలో జో బైడెన్ అక్రమ ఆయుధం కొనుగోలు సహా రెండు క్రిమినల్ కేసుల్లో హంటర్‌కు క్షమాభిక్ష ప్రసాదించారు. తన కుమారుడిపై కేసులు రాజకీయ ప్రేరేపితమైనవేనని మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ఆరోపిస్తున్నారు.

# సీమైన్స్ జాడ ఇరాన్‌కు తెలియదట!



## - హర్మూజ్ జలసంధికి కొత్త చిక్కు

పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ప్రపంచం హర్మూజ్ జలసంధి పేరు తలవని రోజు లేదు. రెండు వారాల సీజ్ ఫైర్ మొదలైనా.. ఈ జలసంధి మాత్రం ఇంకా పూర్తిగా తెరుచుకోలేదు. అదీగాక హర్మూజ్‌లో ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలంటూ ఇరానే స్వయంగా ప్రకటన చేసింది. ఈ పరిస్థితికి సీమైన్స్ కారణం. ఆ జలమార్గంలో వాటిని ఏర్పాటుచేసిన ఆ దేశానికే ఇప్పుడు అవి ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియదట..! అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. తమపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించగానే ఇరాన్ హర్మూజ్‌ను బ్లాక్ చేయడం మొదలుపెట్టింది. జలసంధిని మూసివేశామని, అందులోకి ప్రవేశించే నౌకలకు నిప్పు పెడతామమని హెచ్చరించింది. కొన్ని నౌకలపై దాడులు కూడా జరిగాయి. తన శత్రుదేశాల నౌకలను అడ్డుకునేందుకు.. చిన్న పడవలను ఉపయోగించి సీమైన్స్ పరిచింది. దీంతో రవాణా పూర్తిగా పడిపోయి.. ఇంధన ధరలు భగ్గుమన్నాయి. ఇప్పుడు ఆ సీమైన్సే తలనొప్పిగా మారాయి. ఇరాన్ వాటిని చెల్లాచెదురుగా పరిచిందని, వాటిని ఉంచిన స్థానాలను రికార్డు చేసిందో లేదో, తెలియని పరిస్థితి నెలకొందని అమెరికా అధికారులను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఒకవేళ రికార్డు చేసినా.. వాటికి ఉన్న పరికరాలు కొట్టుకుపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. అలాకూడా వాటిని ఉంచిన స్థానాలను గుర్తించి, తొలగించడం కష్టతరం అవుతుందని ఆ అధికారులు ఆందోళన వ్యక్తంచేశారు. వాటిని తొలగించే సామర్థ్యం కూడా దానివద్ద లేదని తెలుస్తోంది. సీజ్‌ఫైర్ వేళ.. హర్మూజ్‌ను తెరవాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. దానికి తగ్గట్టుగా ఇరాన్ దానిని తెరవలేకపోతోంది. ప్రత్యామ్నాయ మార్గాలంటూ కొన్ని మ్యాచ్‌లను విడుదల చేసింది. సాంకేతికంగా ఉన్న పరిమితులను పరిగణనలోకి తీసుకొని దానిని తెరుస్తామని ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ ఇటీవల వెల్లడించడం కూడా సీమైన్స్ సమస్యను తెలియజేస్తోందని అధికారులు అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇక, హర్మూజ్‌ను ఇరాన్ పూర్తిగా తెరవకపోవడంపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ శాంతి చర్చల్లో పురోగతి ఉంటుందో, లేదో తెలియని అనిశ్చితి నెలకొంది. ఇవన్నీ కలిసి యుద్ధం ఏరూపు దాలుస్తుందోననే ఆందోళన వ్యక్తమవుతోంది.

# సంజూ సూపర్ సెంచరీ..



- ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఘన విజయం
- ఎట్టకేలకు బోణీ కొట్టిన చెన్నై

ఐపీఎల్ 2026లో ఎట్టకేలకు చెన్నై సూపర్‌కింగ్స్ బోణీ కొట్టింది. ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఘన విజయం సాధించింది. సీఎస్కే స్టార్ ప్లేయర్ సంజు శాంసన్ బ్యాట్ నుంచి తొలి సెంచరీ నమోదైంది. బ్యాడ్‌లక్ ప్లేయర్ అంటూ విమర్శలు ఎదుర్కొంటున్న వేళ అదరగొట్టాడు. ఎందుకంటే ఆఖరి మూడు మ్యాచుల్లో అతడు చేసిన స్కోర్ 9,7,6 మరి! ఎట్టకేలకు ఫామ్ అందుకున్న సంజు శాంసన్.. ఢిల్లీ క్యాపిటల్స్‌పై చెలరేగాడు. 56 బంతుల్లోనే 115 పరుగులు చేసి నాటౌట్‌గా నిలి చాడు. ఇందులో ఏకంగా 15 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. ఐపీఎల్ 2026లోనే ఇది తొలి సెంచరీ కావడం విశేషం. చెపాక్ స్టేడియంలో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు చెలరేగి ఆడింది. నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 212 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఢిల్లీకి 213 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. సంజు శాంసన్(115) సూపర్ సెంచరీతో చెలరేగాడు. యువ ప్లేయర్ ఆయుశ్ మాత్రే(59; 36 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) హాఫ్ సెంచరీ చేసి రిటైర్డ్ ఔట్ అయ్యాడు. రుతురాజ్ గైక్వాడ్(15) మరోసారి నిరాశ పర్చాడు. ఆఖర్లో వచ్చిన శివం దూబె(20; 10 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) చెలరేగాడు. చెన్నై బ్యాటర్లను ఔట్ చేసేందుకు ఢిల్లీ బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. పడిన ఒకే ఒక్క వికెట్ కెప్టెన్ అక్షర్ పటేల్‌కే దక్కింది.

**చివరివరకూ పోరాడిన ఢిల్లీ క్యాపిటల్స్**

భారీ టార్గెట్‌తో బరిలో దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఆరంభంలో దాటిగానే ఆడింది. ఓపెనర్లు నిశాంక 41, కెఎల్ రాహుల్ 18 పరుగులు చేసి అవుట య్యారు. తొలివికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. తర్వాత సమీర్ రిజ్వీ 6, అక్షర పటేల్ 1, డేవిడ్ మిల్లర్ 17, అశుతోష్ శర్మ 19 ఒక్కొక్కరు పెవిలియన్ బాట పట్టారు. ఈ దశలో త్రిస్టాన్ స్టబ్స్ 38 బంతుల్లో 60 పరుగులు చేసి గెలిపించే ప్రయత్నం చేశాడు. 19వ ఓవర్‌లో 8వ వికెట్‌గా వెనుదిరిగాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 189 పరుగులు చేసి ఆలౌట్ అయింది. 23 పరుగుల తేడాతో చెన్నై విజయం సాధించింది. ఆ జట్టులో జెమీ ఓవర్టన్ 4 వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించాడు.



## నేను బంతినే చూస్తా.. బౌలర్‌ను కాదు

*రాజస్థాన్ రాయల్స్ చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ తన అసమాన ఆటతీరుతో క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తున్నాడు. 15 ఏళ్ల వయసులోనే మహా మహా బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నాడు. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా స్టార్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో వీరవిహారం చేశాడు. ఒకే ఓవర్‌లో వరుసగా మూడు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టాడు. రాజస్థాన్ రాయల్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అంతకు ముందు మ్యాచ్‌లో బుమ్రా బౌలింగ్‌లో కూడా భారీ సిక్స్‌లు కొట్టాడు. తాజాగా తన ఆటతీరు గురించి వైభవ్ మాట్లాడాడు. 'నేను బంతిని మాత్రమే చూసి ఆడతాను. బౌలర్‌ను కాదు. ప్రాక్టీస్‌లో నేర్చుకున్న నైపుణ్యాలనే మ్యాచ్‌లో అమలు చేయడానికి ప్రయత్నిస్తాను. నేను చివరి వరకు ఉండుంటే మరో 20 పరుగులు చేసేవాడిని. అది జట్టుకు మరింత ఉపయోగపడేది. మా నాన్న, కోచ్‌లు నిరంతరం నన్ను గైడ్ చేస్తూనే ఉంటారు. నా గార్డియన్ రోమి సర్. సుదీర్ఘ కెరీర్ కొనసాగించాలని ఆయన నాకు చెబుతూ ఉంటారు' అని వైభవ్ పేర్కొన్నాడు. పేలవమైన షాట్ ఆడి అవుటైనందుకు చాలా బాధగా ఉందని, మ్యాచ్ ముగిసేవరకు క్రీజులో ఉండలేక పోయి నందుకు బాధపడ్డానని వైభవ్ చెప్పాడు. కాగా, 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేయడం వైభవ్‌కు ఇది రెండోసారి. ఈ సీజన్‌లోనే గువాహటిలో సీఎస్కేతో జరిగిన మ్యాచ్‌లో కూడా వైభవ్ 15 బంతుల్లోనే అర్ధశతకం చేశాడు. కాగా, వైభవ్ కంటే ముందు యశస్వి జైస్వాల్ (13 బంతుల్లో), కేఎల్ రాహుల్ (14 బంతుల్లో) వేగంగా హాఫ్ సెంచరీలు చేసిన బ్యాటర్లుగా తొలి రెండు స్థానాల్లో ఉన్నారు.*

### ఆసియా బ్యాడ్మింటన్..

# ఫైనల్‌కు ఆయుష్‌శెట్టి



భారత బ్యాడ్మింటన్‌లో చారిత్రా త్మక విజయం నమోదైంది. చైనాలోని నింగ్బో వేదికగా జరుగుతోన్న ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియ న్‌షిప్‌లో భారత యువ షట్లర్ ఆయుశ్ శెట్టి సంచలనం సృష్టిం చాడు. సెమీస్‌లో ప్రపంచ నంబర్ వన్, డిఫెండింగ్ ఛాంపియన్ కున్లావుత్ వితిద్సర్న్ (థాయ్‌లాండ్) ను ఓడించి ఆయుశ్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. తొలి సెట్‌ను 10-21తో కోల్పోయినప్పటికీ పట్టువదలకుండా పోరాడి గెలిచాడు. హోరాహోరీగా సాగిన పోరు లో 10-21, 21-19, 21-17 తేడాతో ఆయుశ్ విజేతగా నిలిచాడు. కేవలం మూడు సెట్లు మాత్రమే ఉండే సెమీస్‌లో తొలి మ్యాచ్‌లోనే ఓడాడు ఆయుష్. అయినప్పటికీ తిరిగి పుంజుకుని అద్భుతం చేశాడు. వరుసగా రెండు సెట్లలో గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లాడు. ఈ క్రమంలో ఆయుశ్ షెట్టి ఓ అరుదైన ఘనతను సాధించాడు. ఆసియా ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరిన రెండో భారత షట్లర్‌గా నిలిచాడు. 1965లో దినేశ్ ఖన్నా తొలిసారి భారత్ తరఫున ఫైనల్‌కు చేరారు. ఒకవేళ ఫైనల్‌లోనూ గెలిచి స్వర్ణం సాధిస్తే ఆయుష్.. తొలి భారత షట్లర్‌గా రికార్డు సృష్టిస్తాడు.

# చితక్కొట్టిన పంజాబ్ కింగ్స్

**హైదరాబాద్‌పై ఘన విజయం: రాణించిన ఓపెనర్లు**

ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ మూడో విజయాన్ని నమోదు చేసింది. ముల్లాన్‌పుర్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఎస్ఆర్‌హెచ్ నిర్దేశించిన 220 పరుగుల లక్ష్యాన్ని 18.5 ఓవర్లలోనే ఛేదించింది. 4 వికెట్లు కోల్పోయి 223 పరుగులు చేసింది. ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్లు విధ్వంసం సృష్టించినప్పటికీ బౌలర్లు పూర్తిగా తేలిపోయారు. ఫలితంగా.. హైదరాబాద్ మూడో ఓటమిని చవి చూసిం ది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ బ్యాటర్లు అద్భుతం చేశారు. ఓపెనర్లు ప్రియాంశ్ ఆర్య(57; 20 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లు), ప్రభ్‌సిమ్రన్ సింగ్(51; 25 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో చెలరేగిన వేళ.. పంజాబ్ గెలుపుకు నాంది పడింది. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 38 బంతుల్లోనే 99 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పా రు. పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(69; 33 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లు) హాఫ్ సెంచరీతో చెలరేగి ఆఖరి వరకు క్రీజులో నిల బడి జట్టుకు విజయాన్ని అందించా డు. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 219 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ(74) హాఫ్ సెంచరీ చేశాడు. ట్రావిస్ హెడ్(38), క్లాసెన్(39) రాణించారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, శశాంక్ సింగ్ తలో 2, బార్ట్‌లెట్ 1 వికెట్ పడగొట్టారు.





## బాల్ టాంపరింగ్‌ను చట్టబద్ధం చేయాలి

**ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు**





పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026లో బాల్ టాంపరింగ్ వివాదం దుమారం రేపుతోన్న విషయం తెలిసిందే. పాక్ ప్లేయర్లు ఫఖర్ జమాన్, షహీన్ అఫ్రిది, హారిస్ రవూఫ్ దీనిపై ఆరోపణలు ఎదుర్కొన్నారు. విచారణలో నిజాలు తేలడంతో ఫఖర్ జమాన్‌పై రెండు మ్యాచ్‌ల నిషేధం కూడా విధించారు. ఈ క్రమంలో క్రికెట్ ప్రపంచాన్ని కుదిపేసే విధంగా ఇంగ్లండ్ మాజీ బ్యాటర్ డేవిడ్ మలాన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. బాల్ టాంపరింగ్‌ను చట్టబద్ధం చేయాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశం అయ్యాయి. 'క్రికెట్ చరిత్రలో బాల్ టాంపరింగ్ అంశం కొత్తదేమీ కాదు. చాలా కాలంగా ప్లేయర్లు బాల్‌ను మార్చేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఇది కూడా నైపుణ్యమే. కాబట్టి కొన్నిసార్లు దీనికి అనుమతినివ్వడంలో తప్పు లేదు. బయట నుంచి వేరే వస్తువులు ఉపయోగించకుండా కేవలం బాల్‌ను కొద్దిగా గీసి రివర్స్ స్వింగ్ పొందే అవకాశం ఇవ్వాలి. ఇది డెత్ ఓవర్లలో బౌలర్లకు మరింత సహకరిస్తుంది. ప్రస్తుత కాలంలో బ్యాటర్లు అత్యంత శక్తివం తంగా మారారు. దీంతో బౌలర్లకు సమతుల్యత కోల్పోయింది. ఎంత గొప్ప బౌలర్ అయినా బ్యాటర్లు ఫామ్‌లో ఉంటే పూర్తిగా చేతులెత్తే పరిస్థితి ఏర్పడింది. బాల్ కొద్దిగా కదిలేలా చేయ గలిగితే మ్యాచ్‌లు మరింత ఉత్కంఠభరితంగా మారుతాయి' అని మలాన్ చెప్పుకొచ్చాడు.

## 15 ఏళ్ల కుర్రాడి ఆట అద్భుతం

**- భువనేశ్వర్‌కుమార్**





యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరోసారి అద్భుత ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. శుక్రవారం రాజస్థాన్ రాయల్స్, బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 202 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో మెరుపు వేగంతో 78 పరుగులు చేసి మ్యాచ్‌ను రాజస్థాన్ వైపు తిప్పాడు. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేశాడు. అతని బ్యాటింగ్ స్టైల్, షాట్ సెలెక్షన్ అందరినీ ఆశ్చర్యపరిచింది. వైభవ్ ఇన్నింగ్స్‌పై ఆర్సీబీ బౌలర్ భువనేశ్వర్ కుమార్ కూడా ప్రశంసలు కురిపించాడు. పదిహేనేళ్ల కుర్రాడు అలా ఆడడం అద్భుతమని కొనియాడాడు. 'మా ఓటమికి ప్రధాన కారణం వైభవ్ సూర్యవంశీ దూకుడే.

పదిహేనేళ్ల కుర్రాడు అద్భుతంగా ఆడాడు. ఈ విధంగా బ్యాటింగ్ చేయడం సాధారణ విషయం కాదు. ఇక్కడ ఎవరినీ తక్కువగా అంచనా వేయకూడదు. మ్యాచ్‌లో గెలిచేందుకు చాలా ప్రణాళికలు వేసుకున్నాం. కొన్ని క్యాచ్‌లు జారవిడిచాం. టీ-20 మ్యాచ్‌లో కొన్నిసార్లు ఇలా జరుగుతుంటాయి' అని భువీ అన్నాడు. 'విజయం కోసం మేమేం చేయగలమో అంతా చేశాం. బయటి నుంచి చూస్తే ఒకలా ఉంటుంది. మైదానంలోకి దిగితే మరోలా ఉంటుంది. ఫాస్ట్ బౌలింగ్‌లో వైభవ్ మంచి షాట్లు కొట్టాడు. మాకు ఒకే ఒక లెఫ్టార్మ్ స్పిన్నర్ ఉన్నాడు. పవర్ ప్లేలో అతడితో బౌలింగ్ వేయించాలనుకోలేదు. సుయాశ్ రూపంలో ఇంపాక్ట్ ప్లేయర్‌ను తీసుకునే అవకాశం లేకుండా పోయింది. మాకు ఆఫ్ స్పిన్నర్ లేని లోటు స్పష్టంగా కనిపించింది' అని భువీ అభిప్రాయపడ్డాడు.

చైతన్య రథం సినిమా
ఆదివారం 12 ఏప్రిల్ 2026 X

# పూజా.. భావోద్వేగం!



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటించిన అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'జన నాయగన్'. విడుదలకు ముందే పైరసీ బారిన పడటం సినీ పరిశ్రమను తీవ్రంగా కలవరపెడుతోంది. థియేటర్లలో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న సినిమా.. అనూహ్యంగా ఆన్‌లైన్‌లో హెచ్‌డీ ప్రింట్ల రూపంలో లీక్ కావడంతో మేకర్స్‌తోపాటు అభిమానులు షాక్‌కు గురయ్యారు. ఈ ఘటనపై హీరోయిన్ పూజా హెగ్డే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో స్పందిస్తూ.. ఒక సినిమా అనేది అనేకమంది శ్రమ, త్యాగాల ఫలితం. మా సినిమా ఇలా లీక్ కావడం ఎంతో బాధాకరం.

దయచేసి పైరసీని ప్రోత్సహించకండి" అంటూ భావోద్వేగంగా విజ్ఞప్తి చేశారు. ప్రేక్షకులు థియేటర్లలోనే సినిమాను చూసి ప్రోత్సహించాలని కోరారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా పూజా హెగ్డే భావోద్వేగంతో స్పందించింది... "ప్రియమైన ప్రేక్షకులారా.. ఒక సినిమా అంటే అనేక గంటల శ్రమ. సృజనాత్మక ప్రయోగాలు, వ్యక్తిగత త్యాగాల సమ్మేళనం. మీకు ఉత్తమ అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఒక పెద్ద టీమ్ ప్రతిరోజూ కష్టపడుతుంది. అలాంటి మా సినిమా ముందుగానే ఆన్‌లైన్‌లో లీక్ కావడం నాకు మాత్రమే కాదు, ఈ ప్రాజెక్ట్ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ ఎంతో బాధ కలిగిస్తోంది" అని ఆమె తెలిపింది. ఇక పైరసీపై ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఇలా చట్టవిరుద్ధంగా సినిమాలు లీక్ కావడం వల్ల కేవలం వసూళ్లే కాదు, కళాకారులు, సాంకేతిక నిపుణులు అందరూ ఆశించే గౌరవం దెబ్బతింటుంది. విజయ్ గారి చివరి చిత్రాన్ని అందరం కలిసి థియేటర్లలో పెద్ద తెరపై చూసి ఆనందించడం మన బాధ్యత. కాబట్టి దయచేసి సినిమాను సరైన మార్గంలోనే చూడండి. కొంచెం వేచి ఉండండి, అది సరైన సమయంలో విడుదల అవుతుంది. పైరసీని ప్రోత్సహించకండి.. అప్పుడు మాత్రమే సినిమా, కళ నిలుస్తాయి" అని విజ్ఞప్తి చేశారు.

# మెగా హీరోలతో ప్రాజెక్టు తెరకెక్కితే..



మెగా హీరోలంతా ఒకే సినిమాలో కనిపిస్తే ఎలా ఉంటుందో ఊహించుకోవడమే అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఇప్పుడు అలాంటి ఒక క్రేజీ గాసిప్ టాలీవుడ్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. మెగాస్టార్ చిరంజీవి ఓ స్పెషల్ ప్రాజెక్ట్‌ను ప్లాన్ చేస్తున్నారని, అందులో మెగా ఫ్యామిలీకి చెందిన పలువురు హీరోలు కలిసి నటించే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. భారీస్థాయిలో మల్టీస్టారర్‌గా ఈ ప్రాజెక్ట్ తెరకెక్కించాలనే ఆలోచన ఉందన్న టాక్ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కాబట్టి ఇది కేవలం గాసిప్ మాత్రమేనా? లేక నిజంగా ఏదైనా ప్లాన్ జరుగుతోందా? అన్నది ఇంకా స్పష్టత రాలేదు. ఇదిలా ఉంటే, ప్రస్తుతం చిరంజీవి తన సొంత ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. దర్శకుడు బాబీతో ఒక సినిమా చేసేందుకు సిద్ధమవుతుండగా, మరోవైపు 'విశ్వంభర'వంటి భారీ ప్రాజెక్ట్‌లో కూడా నటిస్తున్నారు. అదే సమయంలో రామ్‌చరణ్, అల్లు అర్జున్ కూడా తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో అందరి డేట్స్ సమన్వయం చేయడం అంత సులభం కాదని సినీవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయినప్పటికీ, మెగా మల్టీస్టారర్‌పై వస్తున్న ఈ వార్తలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. చిరంజీవి, రామ్‌చరణ్, అల్లు అర్జున్‌తోపాటు ఇతర మెగా హీరోలు ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే అది టాలీవుడ్ చరిత్రలోనే ఒక ప్రత్యేకమైన ఘట్టంగా నిలిచిపోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొత్తానికి, ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ గాసిప్ నిజమవుతుందా లేదా అన్నది కాలమే నిర్ణయించాలి. కానీ మెగా ఫ్యాన్స్ మాత్రం ఈ కల నిజం కావాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఆ'వేదన నేనూ అనుభవించా..



సినిమా లీక్ అయితే ఎంత బాధగా ఉంటుందో తనకు తెలుసని విజయ్ దేవరకొండ ఆవేదన వ్యక్తంచేశారు. కెరీర్ ప్రారంభంలో తానూ ఆ బాధను అనుభవించినట్టు చెప్పారు. కోలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' విడుదలకు ముందే సోషల్ మీడియాలో లీక్ అయిన విషయం తెలిసిందే. దీనిపై పలువురు ప్రముఖులు ఆందోళనతో వరుస పోస్టులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా విజయ్ దేవరకొండ ఈ లీక్స్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. "ఇలాంటివి జరిగినప్పుడు కలిగే బాధ వర్ణనాతీతం. వ్యక్తిగతంగా నేను (ఎఅయిఎ కూడా అనుభవించా. మనల్ని లక్ష్యంగా చేసుకున్నట్టు అనిపిస్తుంది. ఆశ కోల్పోతాం. నేను నా గురించి మాత్రమే చెప్పట్లేదు.. అందరి తరపున మాట్లాడుతున్నా. సినిమా అనేది ఎంతోమంది కలలు కన్న ప్రపంచం. ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలి. దీని వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించాలి. అలా జరగకపోతే, అది వ్యవస్థాగత వైఫల్యాన్ని ప్రతిబింబిస్తుంది. మనుషులు కొంచెం కూడా మనసు లేకుండా ఎలా ఉంటారో అర్థంకావడం లేదు. కొందరు ఏమాత్రం ఆలోచించకుండా పక్కవారికి హాని చేయడానికి ఎంతకైనా దిగజారుతారని ఈ లీక్ మనకు గుర్తుచేస్తోంది. 'జననాయగన్' చిత్రబృందానికి మద్దతు తెలుపుతున్నా" అని విజయ్ దేవరకొండ తన పోస్టులో రాసుకొచ్చారు. 'జననాయగన్' లీక్ ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని వరుణ్ తేజ్ అన్నారు. విడుదల కాని కంటెంట్‌ను లీక్ చేయడం వినోదం కాదని, అది దొంగతనంతో సమానమన్నారు. బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఓటీటీకి.. ఉస్తాద్ డేట్ ఫిక్స్



పవన్ కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య విడుదలైన 'ఉస్తాద్ భగత్ సింగ్' బాక్సాఫీస్ వద్ద చేదు అనుభవాన్ని మిగిల్చింది. 'గబ్బర్‌సింగ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వచ్చిన రెండో సినిమా కావడంతో అభిమానులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే, మిశ్రమ స్పందన, నెగటివ్ రివ్యూల కారణంగా ఈ చిత్రం టోటల్ రన్‌లో రూ.100 కోట్ల మార్కును కూడా దాటలేకపోయింది. థియేటర్లలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన ఈ చిత్రం.. ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్, ఈ సినిమాను ఏప్రిల్ 16 నుండి స్ట్రీమింగ్ చేయనున్నట్టు ప్రకటించింది. ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ మరియు మలయాళ భాషల్లో ఏకకాలంలో పాన్-ఇండియా స్థాయిలో డిజిటల్ డెబ్యూ చేయనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లు. పార్తీబన్ విలన్. దేవి శ్రీ ప్రసాద్ పాటలు అందించగా, థమన్ బీజీఎం సమకూర్చాడు. కెఎస్ రవికుమార్, గౌతమి, రావు రమేష్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం, ఓటీటీ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

# సింగర్ మంగ్లీపై కేసు



సింగర్ మంగ్లీపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. మైక్రో ఫైనాన్స్ పేరిట రూ.10 కోట్లు మోసం చేశారని.. ఆమెవల్ల తనకు ప్రాణహాని ఉందని న్యాయవాది సుబ్బారావు ఆరోపించారు. దీంతో మంగ్లీ, ఆమె సోదరుడితోపాటు మరో ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సికింద్రాబాద్‌కు చెందిన సుబ్బారావు అడ్వకేట్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల హేమకాం- రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తిరుమల్ తదితరులు న్యాయవాదిని కలిశారు. మైక్రో ఫైనాన్స్ పథకాల పేరిట అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి, గాయని మంగ్లీ, ఆమె సోదరుడు సహా మరికొంతమంది తమను రూ.10 కోట్ల వరకు మోసగించినట్లు వారు తెలిపారు. ఈ డబ్బును గోకులానందన ఇన్ఫ్రా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో దిగుమతి-ఎగుమతి, రియల్ ఎస్టేట్, ట్రేడింగ్ వ్యాపారాలలో పెట్టుబడి పెట్టి అధిక లాభాలు ఇస్తామని చెప్పి మోసం చేసినట్లు పేర్కొన్నారు. సుమారు 150 మంది వ్యక్తుల నుంచి డబ్బు సేకరించిన అనంతరం పరారైనట్లు బాధితులు న్యాయవాదికి తెలిపారు. ఈ విషయం గురించి తెలుసుకునేందుకు ఇటీవల సుబ్బారావు.. మంగ్లీని సంప్రదించారు. ఆ సమయంలో ఆమె తనతో అవమానకరంగా మాట్లాడారని, తన వృత్తిని కించపర్చారని ఆ న్యాయవాది ఆరోపించారు. కేసు వెనక్కి తీసుకునేందుకు డబ్బులు కూడా ఆఫర్ చేసినట్టు తెలిపారు. ఇందుకు తాను అంగీకరించకపోవడంతో.. బెదిరింపులకు పాల్పడినట్టు సుబ్బారావు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# నానికి జోడీ 'సుబ్బు'గా..

హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ది పారడైజ్'. ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇప్పటికే విడుదలైన 'ఆయా షేర్' సాంగ్ సోషల్ మీడియాలో భారీ రెస్పాన్స్ అందుకోగా, తాజాగా చిత్ర హీరోయిన్ కయాదు లోహర్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆమె ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో ఆమె 'సుబ్బు' పాత్రలో కనిపిస్తుండగా, పోస్టర్‌లోని ఆమె లుక్ చూస్తుంటే హీరోకి భిన్నంగా ఒక రిచ్ ఫ్యామిలీకి చెందిన అమ్మాయిగా కనిపించనున్నట్టు అర్థమవుతోంది. ఈ భారీ యాక్షన్ డ్రామాలో కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు విలన్. వీరితోపాటు రాఘవ్ జుయల్, బాబుమోహన్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తున్నాడు. ఎస్‌ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం పాన్-ఇండియా లెవల్లో తెరకెక్కుతోంది. ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా థియేటర్లలోకి రానుంది.

